

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 455 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 24 జూన్ 2025 | వెల : 4/-




- ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతి చెందటంతో జూబ్లీహిల్స్ స్థానానికి బైపోల్
- ఈ స్థానాన్ని తిరిగి నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్
- మరోవైపు కాంగ్రెస్, బీజేపీలు కూడా పాగా వేసే దిశగా కసరత్తు
- ఇప్పటికే రాజకీయాలు రసవత్తరంగా సాగుతుండగా.. ఈ బైపోల్ తో మరో లెవల్ కి వెళ్లే అవకాశం


## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

# ప్రధాన పార్టీల కసరత్తు!



హైదరాబాద్

రాష్ట్రంలో మరోసారి ఉపఎన్నిక రాబోతుంది. ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతి చెందటంతో జూబ్లీహిల్స్ స్థానానికి బైపోల్ రానుంది. అయితే ఈ స్థానాన్ని తిరిగి నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ చూస్తుండగా? మరోవైపు కాంగ్రెస్, బీజేపీలు కూడా పాగా వేసే దిశగా కసరత్తు చేసే పనిలో పడుతున్నాయి. రాష్ట్రంలో మరోసారి ఉపఎన్నిక రాబోతుంది. ఇప్పటికే రాజకీయాలు రసవత్తరంగా సాగుతుండగా.. ఈ బైపోల్ తో మరో లెవల్ కి వెళ్లే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ సర్కార్ పై తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉందని బీఆర్ఎస్ చెబుతుంటే? అలాంటి పరిస్థితే లేదంటోంది కాంగ్రెస్. ఇదే టైమ్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ లను టార్గెట్ చేస్తూ బీజేపీ నేతలు వాయిస్ పెంచుతున్నారు. ఇలాంటి పరిస్థితుల మధ్య గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎవరు పైచేయి సాధిస్తారనేది ఆసక్తికరంగా మారింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్ సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి మాగంటి గోపినాథ్ విజయం సాధించారు. అయితే అనారోగ్యంతో ఆయన ఇటీవలే మృతి చెందారు. దీంతో ఈస్థానానికి ఉపఎన్నిక రావటం ఖాయమైపోయింది. రాబోయే రోజుల్లో ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల సంఘం - మిగతా3లో



## ఉగ్ర మూకలకు వణుకు పుట్టించడంలో ఆపరేషన్ సిందూర్ సక్సెస్

- సైన్యం చేపట్టిన ఆపరేషన్ అన్ని లక్ష్యాలనూ సాధించింది
- ఇది వికసిత్ భారత్ దార్శనికతకు ఓ కర్మగ్రంథంగా మారుతుంది
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## రైతు భరోసా

# విజయోత్సవ సభ

- రైతుభరోసా సంబరాలు చేపట్టాలి
- రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల
- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే



హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కోఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని - మిగతా3లో




## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తే బాధ్యత నాయకులదే

- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి
- "రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన పెంచాలి
- ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్



## ఇరాన్ ఎఫెక్ట్.. భారత్‌కు గ్యాస్ సిలిండర్ టెన్షన్!

- దేశీయ అవసరాలకు మన వద్ద 15-16 రోజుల వరకే రిజర్వ్‌లు ఉన్నట్టు సమాచారం.
- హర్మూజ్ జల సంధి మూత పడితే భారత్‌కు ఎల్‌పీజీ స్ట్రోక్ తగిలే ప్రమాదం
- వంట గ్యాస్ సరఫరాకు ఆటంకం కలిగే అవకాశముంది.
- దేశంలో 60 శాతం గ్యాస్ దిగుమతుల ద్వారానే వస్తోంది.



## రెండేళ్లుగా 'పహల్గామ్' ముష్కరులు యాక్టివ్?

- భారత భద్రతా దళాలపై జరిగిన మూడు ప్రధాన దాడులలో పాల్గొన్నారనే అనుమానాలు
- పహల్గామ్ దాడి వెనుక ఉన్న ఉగ్రవాదుల జాడను భద్రతా సంస్థలు సేకరించాయి.
- 2023 ప్రారంభం నుండి జమ్ముకశ్మీర్ అంతటా తమ కార్యకలాపాలు

## బీఆర్ఎస్ పథకాలను అటకెక్కించారు

- కాంగ్రెస్ పాలనలో అన్ని పథకాలు బంద్ అయ్యాయి
- మేనిఫెస్టోలో ఊదరగొట్టిన హామీల అమలు సీఎం రేవంత్ రెడ్డి గాలికి వదిలేశారు
- ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవు
- ప్రజలను నమ్మించడం, నయవంచన చేయడంలో కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్
- బీఆర్ఎస్ సీనియర్ నేత మాజీ మంత్రి హరీష్ రావు



హైదరాబాద్

బీఆర్ఎస్ సీనియర్ నేత మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'ఆత్మశుద్ధిలేని యాచార మదియేల.. భాండశుద్ధి లేని పాకమేల..' - మిగతా3లో



## 'రహస్య' చేతుల్లో.. ఖమేనీ భద్రత!

- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీకి.. ఎవరికీ తెలియని అత్యంత రహస్య, ఉన్నతస్థాయి విభాగం భద్రత కల్పిస్తున్నట్లు సమాచారం.
- ఇజ్రాయెల్ నిఘావర్గాలు ఇప్పటికే తమ ప్రభుత్వంలోని వివిధ స్థాయిల్లోకి చొరబడినట్లు ఇరాన్ అనుమానిస్తోంది.
- "ఇటువంటి పరిస్థితుల్లో శత్రువులకు ఎలాంటి అవకాశం లేకుండా ఉంచేందుకు.. ఎవరికీ తెలియని విభాగం ఆయన భద్రత బాధ్యతలు నిర్వహిస్తోంది.

## స్థానిక సంస్థల ఎన్నికలపై

# తీర్పు రిజర్వ్

- గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామన్న ప్రభుత్వం.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదన్న కోర్టు
- కొంత సమయం కావాలని కోరిన ప్రభుత్వం
- ప్రభుత్వం తమ ప్రక్రియ పూర్తి చేస్తే తాము ఎన్నికల నిర్వహణకు ముందుకెళతామని ఈసీ స్పష్టం
- ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎన్నికల కమిషన్ కోర్టుకు విన్నపం




హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. జూన్ 23, 2025న జరిగిన విచారణలో పిటిషనర్లతో పాటు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం తమ వాదనలు వినిపించింది. దీనిలో భాగంగా ఎన్ని రోజుల్లో ఎన్నికల నిర్వహిస్తారో చెప్పాలని హైకోర్టు - మిగతా3లో

# ఆర్టికల్ 370 రద్దుకు శ్యాంప్రసాద్ ముఖర్జీ కృషి



శ్యాంప్రసాద్ ముఖర్జీ కలలు కన్న ఒకేదేశం..
రాజేంద్రనగర్ లో ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్.
జిల్లా భాజపా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్





**రాజేంద్రనగర్,జూన్23(సూర్యరేఖ)**దేశ సమైక్యత,సమగ్రత కోసం జనసంఫ్ పార్టీని స్థాపించి ఏక్ దేశమే దో విధాన్,దో ప్రదాన్ ధోనిషాన్, నహీ ఛలెంగే అని నినాదించి ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన వీరుడు శ్యామ్ప్రసాద్ ముఖర్జీ అని జిల్లా భాజపా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్ కొనియాడారు. సోమవారం జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని శివరాంపల్లి,ఉప్పర్ పల్లి,బుద్వేల్,ఎర్ర బోడ,లలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బీజేపీ నాయకులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా డివిజన్ పార్టీ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం వై.శ్రీధర్ మాట్లాడుతూ...దేశం మొత్తానికి హిందువులకు, ముస్లీంలకు ఒకేవిధమైన పౌరసత్వం ఉండాలని ఉద్ఘటించారు. కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కలిగించే ఆర్టికల్ 370ని కాంగ్రెస్ పార్టీ విధానాన్ని ముఖర్జి వ్యతిరేకించారు. దేశ విభజన, భెంగాల్ విభజన డాక్టర్‌శ్యాంప్రసాద్ ముఖర్జి వ్యతిరేకించారన్నారు.ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని అంటూ ఏక్ భారత్ అనే నినాదంతో అందరిని ఏకతాటిపై తీసుకురావడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అన్నారు.శ్యామ ప్రసాద్ ముఖర్జీ మొదటి ఉద్యమంలోనే పార్టీ చేపట్టిన పోరాటంలో జమ్మూ కాశ్మీర్ లో అరెస్ట్ చేయడంతో జైల్లో బలిదానం కావడం జరిగిందన్నారు.దేశ సమగ్రత కోసం సమైక్యత కోసం ప్రారంభించబడిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని,దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడటం కోసం బలిదానం చేసిన చరిత్ర భారతీయ జనసంఘ్ మొదటి అధ్యక్షులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీది అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బొక్క బాల్ రెడ్డి,మేకల వనితరెడ్డి,కోరని సదానంద్ ,హరి కిషన్ జీ,సోల్కర్ రెడ్డి,బాబురావు వాసు రవీంద్ర కోరని క్రాంతి,శ్రీకాంత్ రెడ్డి,బండారి బాలకృష్ణ మల్లేష్ చారి, వెంకటేష్ రజినికాంత్ టీ.మల్లేష్ రాకేష్ గౌడ్ తిరుమలేష్ పద్మావతి వేణుగోపాల్ తుంగ ఇంద్ర రెడ్డి సరితరెడ్డి రమణ,విజయ్ యాదవ్ రాజశేఖర్రెడ్డి,పవన్,పవన్ రాజ్,జంగయ్య జ్ఞానేశ్వర్ పెంటయ్య,రవి తదితరులు పాల్గొన్నారు.

# మిస్టర్ ఇండియా 2025 విజేత రాకేష్ అర్నే ఘనంగా స్వాగతం..





**రాజేంద్రనగర్,జూన్ 23 (సూర్యరేఖ)** తెలంగాణ యువతకు గర్వకారణమైన రాకేష్ అర్నే ఇటీవల గోవాలో జరిగిన మిస్టర్ ఇండియా 2025 పోటీలో జాతీయ స్థాయిలో విజేతగా నిలిచి,దేశాన్ని గర్వపడేలా చేశారు.ఈ విజయం అనంతరం రాకేష్ హైదరాబాద్‌లో తన సొంత ప్రాంతమైన బాబూరెడ్డినగర్ కాటేదాన్ లో సోమవారం ఉదయం భారీ విజయ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో సుమారు 200 మంది యువత అభిమానులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ర్యాలీ లో మైలార్ దేవులపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్,సోమ శ్రీనివాస్ గుప్తా, కిషోర్ రవి



కార్తీక్,జగన్,మహేందర్,అరుణ్ రెడ్డి, లింగం



తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,జూన్,23(సూర్యరేఖ)** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేసి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల,బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్రావు,హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. బెల్లంపల్లి మండలం చాకేపల్లి గ్రామానికి చెందిన గోమాస బింగమ్మ,గోమాస భాగ్యలక్ష్మి,గోమాస ధనలక్ష్మి,దుర్గం సౌందర్య తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు.భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ప్రతినిధులు తమ దరఖాస్తులో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎలాంటి షరతులు లేకుండా లబ్దిదారులకు నిధులు మంజూరు చేయాలని,బడ్జెట్లో ఈ పథకం కొరకు నిధులు పెంచాలని,రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులందరికీ పథకం వర్తింపచేయాలని కోరారు. లక్షెట్టిపేట మండలం పాతకొమ్ముగూడెం గ్రామానికి చెందిన శంకరి సత్యం తనకు ఇంటి స్థలం ఉందని, ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపచేసి ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామం ఎస్.సి.కాలనీవాసులు తమ ప్రాంతంలో ఒక అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన చిత్తారి కిరణ్ కుమార్ హాజీపూర్ మండలం గుడిపేటలో గల కేంద్రీయ విద్యాలయం విద్యార్థుల సౌకర్యార్థం క్యాతనపల్లి వరకు నడుస్తున్న ఆర్.టి.సి.బస్సును మందమర్రి వరకు నడిపించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.మందమర్రి మండల కేంద్రానికి చెందిన గంగవరపు శ్రీహరి తాను కోటపల్లి మండలంలోని లింగన్నపేట,రాజారాం గ్రామాలలో మహిళ భవనములను నిర్మించాలని,సంబంధిత బిల్లులు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన అంకం సాగర్ సివిల్ కాంట్రాక్టర్ అయిన తాను హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో స్లాబ్ కల్వర్టు పని పూర్తి చేశానని, బిల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.నస్పూర్ మండల కేంద్రానికి చెందిన పిట్ట సుశీల ఒంటరి మహిళ అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం కమ్మరివాడకు చెందిన సుబ్రహ్మణ్యం తాను 3సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతున్నానని తనకు దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన దేవి లక్ష్మి నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజావాణి కార్యక్రమంలో 49 దరఖాస్తులు అందాలని,ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శివరాంపల్లిలో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్..

మహిళా మోర్చా అధ్యక్షురాలు గడీల పద్మావతి.



**రాజేంద్రనగర్,జూన్23(సూర్యరేఖ)** దేశంలో ఒకే పౌరసత్వం,కాశ్మీర్‌లో అవరోధంగా ఉన్న ఆర్టికల్ 370 రద్దు కోసం శ్యాంప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా కృషి చేశారని రాజేంద్రనగర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గడీల పద్మావతి వ్యాఖ్యానించారు.జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా శివరాంపల్లి శివాజీనగర్ కాలనీలో రాజేంద్రనగర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గడీల పద్మావతి అధ్యక్షతన ఆయన చిత్రపటానికి సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం బూత్ అధ్యక్షులు,బస్తీ వాసులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.దేశం నుంచి కాశ్మీర్‌ను విడదీసేందుకు ఉన్న ఆర్టికల్ 376 రద్దు కోసం 1953లోనే శ్యాంప్రసాద్ ముఖర్జీ పోరాడారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు నరేందర్,మల్లికార్జున్,బస్తి వాసులు అంజయ్య,శ్రీనివాస్ ,హనుమంత,లక్ష్మి మల్లమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక నగ్న వీడియోలు షేర్ చేసిన మైనర్ బాలుడు

**అదిలాబాద్ :** అదిలాబాద్ లో దారుణం జరిగింది. ఒక మైనర్ బాలుడు మరో మైనర్ బాలిక న్యూడ్ వీడియోలు రికార్డు చేసి స్నేహితులకు షేర్ చేసాడు. స్నేహం పేరుతో మాయ మాటలు చెప్పి, బాలికను బెదిరించి నగ్నంగా వీడియోలు రికార్డు చేసి ఇతరులకు పంపాడు. అదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల పరిధిలోని ఒక గ్రామానికి చెందిన బాలుడు సామాజిక మాధ్యమం ద్వారా ఒక బాలిక కు దగ్గరయ్యాడు. తనకు నగ్నంగా వీడియో కాల్ చేయాలని, లేకపోతే చాట్ మొత్తం ఆమె తల్లిదండ్రులకు చూపిస్తానని బాలికను బెదిరించాడు. దీంతో భయపడిన బాలిక నగ్నంగా వీడియో కాల్ చేయగా, వీడియో కాల్ రికార్డు చేసి తన స్నేహితులకు పంపాడు. గత కొంత కాలంగా శారీరికంగా, మానసికంగా వేధించడంతో బాలిక తల్లిదండ్రులకు విషయం చెప్పింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు, పోలీసులు ఇద్దరు మైనర్లు, వంశీకృష్ణ, పవర్ తరుణ్, గుండల్వార్ వరుణ్, కారడ్ సుధీర్, ముర్కుటే విఠల్, సాబ్లె బాలవంత్ సింగ్ అనే 8 మందిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు అందోళన

**ఖమ్మం :** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇలాకాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు రాస్తారోకో చకు దిగారు. ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం..దొంగల రాజ్యం దోపిడి రాజ్యం.. అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరుగుతున్నాయని, ఇంతకముందు ఇల్లు ఉన్నవారికే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారని ఆగ్రహంతో ఖమ్మం-వరంగల్ రహదారిపై లబ్ధిదారులు బైటాయించారు. ధర్నా అనంతరం ఎండిఓ కార్యాలయానికి ర్యాలీగా చేరుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వట్లేదని, బోగస్ కమిటీలు రద్దు చేయాలని ఎండిఓను నిలదీసారు.

## శత్రువులతో కలిసి కూల్ డ్రింక్ తాగుతావా అంటూ.. భార్యను వేధించిన భర్త.

**హైదరాబాద్ :** ఖమ్మం జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఘటన, వివాహ బంధాల్లో పెరుగుతున్న వేధింపులు.. వాటి దుష్పరిణామాలపై తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తోంది. పెళ్లైన కేవలం రెండు నెలల్లోనే.. నూతన జీవితంలోకి అడుగుపెట్టిన ఒక యువతి... భర్త, అతని కుటుంబ సభ్యుల వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడింది. కేపీహెచ్‌బీ ఎస్సై లింగం వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ విషాద ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, సాలె బంజరకు చెందిన మాలోతు శ్రీను, నాగమణి దంపతుల ఏకైక కుమార్తె 19 ఏళ్ల పూజిత. ఆమెకు ఏప్రిల్ 16న, ఇంటి సమీపంలో నివసించే జాటోతు శ్రీనివాస్‌తో వివాహం జరిగింది. శ్రీనివాస్ హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ సర్వీస్ రోడ్డులో ఉన్న ఒక ప్రసిద్ధ జ్యువెలరీ షోరూంలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తూ, టెంపుల్ బస్‌స్టాప్ సమీపంలో నివాసం ఉంటున్నాడు.పూజిత జీవితంలో వివాదం చోటు చేసుకోవడానికి ఒక చిన్న వీడియో క్లిప్పింగ్ కారణమైంది. పెళ్లైన కొద్ది రోజుల తర్వాత, ఆమె పుట్టింట్లో ఉన్న సమయంలో, బంధువులతో కలిసి కూల్‌డ్రింక్ తాగింది. ఈ దృశ్యాన్ని శ్రీనివాస్ సోదరుడు, అతని అల్లుడు వీడియో తీసి, వాట్సాప్ ద్వారా శ్రీనివాస్‌కు పంపారు. ఈ వీడియోను చూసిన శ్రీనివాస్, తమ కుటుంబానికి పడని(శత్రువులు)వ్యక్తులతో పూజిత కూల్‌డ్రింక్ తాగడమేంటని ఆమెను వేధించడం ప్రారంభించాడు. వివాహం తర్వాత నూతన వధువుకు సరైన స్వేచ్ఛ, గౌరవం దక్కకపోవడాన్ని ఇది స్పష్టం చేస్తుంది. ఈ చిన్నపాటి అంశాన్ని అడ్డం పెట్టుకుని, శ్రీనివాస్ పూజితను నిరంతరం శారీరకంగా, మానసికంగా హింసించినట్లు తెలుస్తోంది.వేధింపులు రోజురోజుకూ తీవ్రమవడంతో.. పూజిత తీవ్ర మనస్థాపానికి, ఒత్తిడికి గురైంది. భర్త, అతని కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న నిరంతర నిందలు, హింసను తట్టుకోలేక ఆమె విలవిల్లాడిపోయింది.శనివారం రాత్రి శ్రీనివాస్ ఇంటికి తిరిగి వచ్చేసరికి, పూజిత ఇంట్లో ఉరివేసుకొని కనిపించింది. ఈ దృశ్యం చూసి షాక్‌కు గురైన శ్రీనివాస్, ఆమెను కిందికి దించి, వెంటనే తన కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించాడు.పూజిత మృతి వార్త తెలిసిన వెంటనే, ఆమె తల్లిదండ్రులు మాలోతు శ్రీను, నాగమణి, ఇతర కుటుంబ సభ్యులు సుమారు 20 మంది హుటాహుటిన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. చిన్నప్పటి నుంచి పెంచి పెద్ద చేసిన తమ ఏకైక మనుమరాలు ఇక లేదని తెలిసి పూజిత నానమ్మ గుండెలవిసేలా రోదించడం అక్కడి వాతావరణాన్ని విషాదమయం చేసింది.పూజిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేపీహెచ్‌బీ పోలీసులు వెంటనే స్పందించారు. శ్రీనివాస్‌తో పాటు, అతని కుటుంబ సభ్యులు ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో న్యాయం జరగాలని పూజిత కుటుంబ సభ్యులు, పలు మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వైవాహిక బంధాల్లో గృహ హింస, వేధింపులను అరికట్టడానికి సామాజిక అవగాహన, కఠిన చట్టాల అమలు ఎంత అవసరమో ఈ సంఘటన మరోసారి చాటి చెప్పింది. ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, ప్రభుత్వ, సామాజిక, కుటుంబ స్థాయిలలో సమిష్టి కృషి అవసరం.

## అతి సార వ్యాధిపై అవగాహన కార్యక్రమం

సోమవారం నాడు స్థానిక ఆసుపత్రి నందు అతిసారా వ్యాధి మాసోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సమావేశంలో డాక్టర్ ముకేశ్ మాట్లాడారు .స్టాప్ డయేరియా జూన్ 16వ తేదీ నుండి జూలై 31 వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు.ముఖ్యంగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలలో అతిసారా వ్యాధి ద్వారా సంక్రమించే మరణాలను తగ్గించడమే లక్ష్యమని తెలిపారు

# గంజాయి రహిత సమాజ నిర్మాణమే మనందరి లక్ష్యం కావాలి








**మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్**

**మందమర్రి,జూన్ 23(సూర్యరేఖ)** యాంటీ-డ్రగ్ అవేర్నెస్ వారోత్సవాలలో భాగంగా మందమర్రిలో విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. యువత ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల మహమ్మారికి దూరంగా ఉంటూ,ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని,గంజాయి రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మంచిర్యాల జిల్లా డీసీపీ.ఏ.భాస్కర్, పిలుపునిచ్చారు.యాంటీ-డ్రగ్ అవేర్నెస్ వారోత్సవాలలో భాగంగా సోమవారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన పలు కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ మోడల్ స్కూల్లో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో డీసీపీ మాట్లాడుతూ... విద్యార్థి దశ మీ జీవితానికి అత్యంత కీలకమైన పునాది.ఈ సమయంలో తెలియని ఆకర్షణలకు లోనై గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడితే మీ భవిష్యత్తు అంధకారమయమవుతుంది.ఇది కేవలం మీ ఆరోగ్యాన్ని మాత్రమే కాదు మీ కుటుంబాన్ని,మీ కలలను కూడా నాశనం చేస్తుంది.పోలీసులు మీ శ్రేయోభిలాషులు. ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ చాలా కఠినమైనది.ఒకసారి ఈ కేసులో చిక్కుకుంటే జీవితాంతం దాని పర్యవసానాలు అనుభవించాల్సి వస్తుంది. కాబట్టి,మీరంతా చైతన్యవంతులై,మీ స్నేహితులను కూడా ఈ వ్యసనం వైపు వెళ్లకుండా కాపాడాలి" అని హితవు పలికారు.విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా గంజాయి దుష్ప్రభావాలను కళ్ళకు కట్టినట్లు చూపే దృశ్యరూపక వీడియోలను ప్రదర్శించి వారిలో బలమైన అవగాహన కల్పించారు.

పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక చైతన్యం: అంతకుముందు,డీసీపీ ఇతర ఉన్నతాధికారులతో కలిసి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం తెలంగాణ మోడల్ స్కూల్ ఆవరణలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణతో పాటు, విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు పోలీస్ శాఖ అహర్నిశలు శ్రమిస్తోందని, ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతిరోజూ వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని డీసీపీ తెలిపారు.ప్రజల చైతన్యం, సహకారంతోనే గంజాయిని పూర్తిగా నిర్మూలించగలమని,తద్వారా నేరరహిత సమాజాన్ని స్థాపించగలమని ఆయన గట్టిగా విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాలలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ మ్మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, మందమర్రి తహసిల్దార్ సతీష్ కుమార్, మందమర్రి ఎంపీడీవో,కస్తూర్బా స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్,కస్తూర్బా,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్, మందమర్రి ఎస్సై రాజశేఖర్,అదనపు ఎస్ఐ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్యామాప్రసాద్ ముఖర్జీ ఒక దార్శనీక దేశభక్తుడు





**శ్యాంప్రసాద్ ముఖర్జీ కలలు కన్న ఒకేదేశం..**

**శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం..**

**శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు కృషి చేయాలి..**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్,జూన్ 23** ఒకే దేశం,ఒకేప్రధాని,ఒకే రాజ్యాంగం శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయమని,అది ప్రస్తుతం అమలు చేయడం జరిగిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా మైలార్ దేవ్ పల్లిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు కలిసి మొక్కలు నాటారు.అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ప్రధాని నరేంద్రమోదీ పాలనలో ఆర్టికల్ 370 రద్దుతో ముఖర్జీ కల సాకరమైందని పేర్కొన్నారు.దేశం ఐక్యత,సమగ్రత,ఆత్మగౌరవం కోసం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు.దేశం మొత్తాన్ని ఏకీకృతం చేసిన మహనీయుడని,జ్ఞానం నిజాయతీతో పాటు గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తి అని కొనియాడారు.ఆయన అడుగుజాడల్లో పయనించాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ ఆదేశాల మేరకు ముఖర్జీ వర్ధంతి రోజును బలిదాన దివ్సగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కాశ్మీర్ కోసం డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఎన్నో పోరాటాలు చేశారన్నారు. దేశవ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి తన ప్రాణాలు అర్పించిన గొప్పవ్యక్తి ముఖర్జీ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ బీజేపీని స్థాపించడంతో నేడు దేశంలో సురక్షిత పాలనను బీజేపీ ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు.భారతదేశ సార్వభౌమత్వం విద్య కోసం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చేసిన కృషి మరువలేనిదన్నారు.ఆయన త్యాగం,అంకితభావం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదయకన్నారు. దేశవ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి తన ప్రాణాలు అర్పించిన గొప్పవ్యక్తి ముఖర్జీ అని కొనియాడారు.పార్టీ శ్రేణులందరూ డా.శ్యాంప్రసాద్ముఖర్జీ ఆశయ సాధన కోసం అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాండు యాదవ్,సంతోష్ గౌడ్,రావుల భాస్కర్, వెంకటరమణ గుప్తా,నవారు మురళీధర్ రెడ్డి, బొమ్మరాజు నరసింహరాజు,మధుసూదన్ రెడ్డి, గోపాల్ నాయక్,రాజు స్వామి,బబ్లు, శ్రీకాంత్ రెడ్డి, ప్రభుదాస్,ఎన్ను శంకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**శివంపేట,జూన్ 23 (సూర్యరేఖ)** శ్రీశైలం భ్రమరాంభ సమేత మల్లికార్జున స్వామి ఆలయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ దర్శించుకున్నారు. సోమవారం మల్లన్న ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దామోదర్ రాజనర్సింహకు అర్చకులు,అధికారులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు.పూర్ణ కుంభంతో ఘనంగా ఆహ్వానించి స్వామివారి దర్శనానికి తీసుకెళ్లారు.రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో బాగుండాలని స్వామివారిని కోరుకున్నారు.ప్రజా పాలన ముఖ్య ఉద్దేశంగా సాగుతున్న ప్రభుత్వానికి ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.వీరితోపాటు శివంపేట మండలానికి చెందిన పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొమ్మిడాల శంకర్,బుర్ర మురళి గౌడ్,పెద్దపులి సతీష్,దినేష్ రెడ్డి,బుర్ర వినయ్,తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మూలనకై ప్రతిజ్ఞ.





**శివంపేట,జూన్23 (సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని కొత్తపేట శివారులో గల గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం ఆదేశాల అనుసారంగా డ్రగ్స్ రహిత సమాజ నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా విభాగ అధిపతి డాక్టర్ కల్లూరి సతీష్ కుమార్ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ప్రస్తుత సమాజంలో యువత చెడిపోవడానికి ముఖ్య కారణం డ్రగ్స్ అని,ఫార్మసీ చదువుతున్న విద్యార్థులుగా ప్రజలలో అవగాహన కల్పించి,డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో మీ వంతు పాత్ర చాలా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ముదిరాజ్ టైగర్ అనిల్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు..



**అందోల్,జూన్23(సూర్యరేఖ)** అందోల్ నియోజకవర్గంలో ముదిరాజ్ టైగర్ అనిల్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.వివిధ మండలాల బందుమిత్రులు, అభిమానులు భారీగా హాజరై అక్షింతలతో ఆశీర్వదించి కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు నాగ్వర్ గ్రామానికి చెందిన అనిల్, వారి కుటుంబానికి ఆదేవుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో పిల్లాపాపలతో చల్లగా చూడాలని కోరుకోవటం జరిగింది జన్మదిన వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా అనిల్ ముదిరాజ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# అప్పు పుట్టలే...

## సగటు జీవికి తప్పని తిప్పలు..
## కరోనా తర్వాత మారిన పరిస్థితులు..
## బిల్లులు రాక లబోదిబోమంటున్న కాంట్రాక్టర్లు..
## భూములున్నా రాని భరోసా..
## కొందరి మోసాలతో అందరికి కష్టాలు..
## ఆర్థిక మాంద్యంలో మార్కెట్..







పల్లెలు నమ్మకానికి పుట్టినిల్లు..పల్లెలు ఎంత స్వచ్ఛమైనవో మనుషులు అంతే స్వచ్ఛమైన వారు.. ఒక వంద రూపాయలు అప్పు తీసుకుంటే ఇచ్చిన వ్యక్తి కంటే,తీసుకున్న వ్యక్తికే చెల్లించాలనే ఆరాటం ఉండేది..లక్షల రూపాయలు కాగితాలు లేకుండా ఒక్క మాటతో చేతులు మారేవి..కానీ ఇదంతా ఒకప్పటి మాట..ఇప్పుడు పల్లె,పట్నం తేడా లేదు.. ఎక్కడా అప్పు పుట్టడం లేదు.చే బదులూ అందడం లేదు.అవసరానికి డబ్బు సర్దుబాటు కానీ పరిస్థితుల్లో పేద,మధ్య తరగతి కుటుంబాల ఇబ్బందులు వర్ణణాతీతం..ఎవరిని కదిలించినా డబ్బు సమస్య కనిపిస్తోంది.గతంలో డబ్బులు అవసరం ఉందంటే ఎవరో ఒకరు సర్దుబాటు చేసేవారు.బంధువులు,స్నేహితులు చేబదులు ఇచ్చేవారు లేదంటే అప్పు అయినా పుట్టేది.వాటితో అవసరాలు తీర్చుకొని,డబ్బులు సర్దుబాటు కాగానే తిరిగి చెల్లించేవారు.ఫైనాన్స్ నిర్వాహకులు,వడ్డీ వ్యాపారులు,నమ్మకం ఉన్నవారికి అప్పులు ఇచ్చేవారు.అయితే ఇచ్చిన అప్పులు తిరిగి తీసుకునేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. దీనికి తోడు మార్కెట్ లేకపోవడం,అప్పు తిరిగి చెల్లించేందుకు జాప్యం నెలకొనడంతో అప్పు పుట్టడం లేదేమోనని సామాజికవేత్తలు పేర్కొంటున్నారు.

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్23(సూర్యరేఖ)** నమ్మకానికి పుట్టినిల్లు పల్లెలు..పల్లెలు ఎంత స్వచమైనవో పల్లె మనుషులు అంతే స్వచ్ఛమైనవారు..ఒక వంద రూపాయలు అప్పు తీసుకుంటే ఇచ్చిన వ్యక్తి కంటే తీసుకున్న వ్యక్తికే చెల్లించాలనే ఆరాటం ఉండేది..లక్షల రూపాయలు కాగితాలు లేకుండా ఒక్క మాటతో చేతులు మారేవి.. కానీ ఇదంతా ఒకప్పటి మాట ఇప్పుడుపల్లె, పట్నం తేడా లేదు,ఎక్కడా అప్పు పుట్టడంలేదు.చేబదులూ అందడం లేదు. అవసరానికి డబ్బు సర్దుబాటు కానీ పరిస్థితుల్లో పేద, మధ్య తరగతి కుటుంబాల ఇబ్బందులు వర్ణణాతీతం.ఎవరిని కదిలించినా డబ్బు సమస్య కనిపిస్తోంది.గతంలో డబ్బులు అవసరం ఉందంటే ఎవరో ఒకరు సర్దుబాటు చేసేవారు. బంధువులు స్నేహితులు చేబదులు ఇచ్చేవారు లేదంటే అప్పు అయినా పుట్టేది.వాటితో అవసరాలు తీర్చుకొని డబ్బులు సర్దుబాటు కాగానే తిరిగి చెల్లించేవారు. ఫైనాన్స్ నిర్వాహకులు, వడ్డీ వ్యాపారులు, నమ్మకం ఉన్నవారికి అప్పులు ఇచ్చేవారు. అయితే ఇచ్చిన అప్పులు తిరిగి తీసుకునేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. దీనికి తోడు మార్కెట్ లేకపోవడం,అప్పు తిరిగి చెల్లించేందుకు జాప్యం నెలకొనడంతో అప్పు పుట్టడం లేదమోనని సామాజిక వేత్తలు పేర్కొంటున్నారు. ఆరుగాలం సాగులో శ్రమించే రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారింది.సాగుకు పెట్టుబడులు పెరగడం,దిగుబడులు తగ్గి కష్టానికి తగిన ఫలితం రాక తీవ్ర నిరాశలో రైతులు ఉన్నారు.స్వయం ఉపాధి కులవృత్తులను నమ్ముకుని,చిరువ్యాపారులు కుటుంబాలు సాకుతున్న వారంతా వ్యాపారాల్లో పోటీ పెరిగి ఆదాయం తగ్గడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇంటి అద్దె,ఇతర అవసరాలు తీర్చుకోవడం పెను భారంగా మారింది.రోజు వారి కూలీల పరిస్థితి ఎంత కష్టించినా పొట్టకు బట్టకు అన్నట్లు ఉండటంతో పిల్లల చదువులు, పెళ్లిళ్లకు ఇలా ప్రతీపనికి అప్పులు చేయాల్సిన పరిస్థితి దాపురించింది.



**-కొందరి తీరు..అందరికి శాపం..**

అప్పు తీసుకున్న వారు సకాలంలో చెల్లించకపోవడంతో వడ్డీ వ్యాపారం పూర్తిగా చతికిలపడింది.వడ్డీ వ్యాపారానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకపోవడం డబ్బుల కోసం నిలదీసే పరిస్థితి లేకపోవడంతో వడ్డీ వ్యాపారులు ఎక్కువ శాతం దెబ్బతిన్నారు. పోలీసులు అప్పు ఇచ్చిన వారిని ఇబ్బందుల పాలు చేసిన ఘటనలతో వడ్డీ వ్యాపారులు ఆ వ్యాపారాలను వదిలేశారు. ఇచ్చిన డబ్బులు రాక వడ్డీ వ్యాపారులు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు.దీంతో వడ్డీ వ్యాపారం పరిస్థితి కూడా అధ్వాన స్థితికి చేరింది. దీంతో కొందరి తీరు నిజాయితీపరులకు కూడా అప్పపుట్టని పరిస్థితి తీసుకువచ్చింది.ఇదిలా ఉండగా అప్పు ఇచ్చి,పుచ్చుకునే సమయంలో మధ్యవర్తులుగా ఉన్న వారి పరిస్థితి మరింత దారుణంగా మారింది.ఇద్దరి మధ్య నలిగిపోతున్నారు.అవసరం మేరకు తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో స్నేహితులు, బంధువుల మధ్య గొడవలు దారితీస్తున్నాయి.అవి కాస్తా బంధాలు తెగిపోయేలా చేస్తున్నాయి.

**-మోసాలు తెస్తున్న తంటా..**

నమ్మించి మోసం చేస్తున్న పలువురి తీరుతో సామాన్యులకు అప్పు పుట్టని పరిస్థితులు దాపురించాయి.నిజాయితీగా కడదామన్నా.. అత్యవసరమైనా అప్పు పుట్టడం లేదు.మండల వ్యాప్తంగా ఇతర రాష్ట్రాల వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేసుకుని కొన్నేళ్ల పాటు స్థానికులతో సత్సంబందాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. నమ్మించి రూ.కోట్లు అప్పుల తీసుకోవడం,తాకట్టు పెట్టుకుని డబ్బులు ఇవ్వడం,ఎక్కువ వడ్డీలిస్తామని డబ్బులు తీసుకుని ఆ తర్వాత ఉడాయించారు. ఇలాంటి ఘటనలు అప్పు ఇస్తే తిరిగి రావని,ఇక నుంచి అప్పులు ఎవరికీ ఇవ్వద్దని చాలామంది నిర్ణయానికొస్తున్నారు. దీంతో అప్పు పుట్టకుండా పోతోంది.

**-కాంట్రాక్టర్ల లబోదిబో..**

ప్రభుత్వ పనులు చేసి డబ్బు సంపాదించాలనుకున్న నాయకులు కొందరు సర్పంచ్, ఎంపీటీసీలు చేయకూడని అప్పులు చేసి అభివృద్ధి పనులు పూర్తి చేశారు.పనులు పూర్తయి ఏళ్లు గడుస్తున్నా బిల్లు రాకపోవడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగి కాంట్రాక్టర్లు లబోదిబోమంటున్నారు.ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో తాజా మాజీ ప్రజా ప్రతినిదుల్లో సర్పంచ్లు ఎక్కువ మంది రూ.15 నుంచి రూ.60 లక్షల వరకు పెట్టుబడులు పెట్టారు.అప్పులిచ్చిన వారు నిలదీస్తుండటంతో వారి భూములను విక్రయించి అప్పు చెల్లించిన దాఖలాలూ ఉన్నాయి. ప్రభుత్వ కాంట్రాక్టు పనులతో లాబాలు రాకపోగా కనీసం పెట్టుబడి డబ్బులు సకాలంలో రాక భూములు పోగొట్టుకుని ఆందోళన చెందుతున్నారు.

**-కరోనా తర్వాత మారిన పరిస్థితులు..**

దేశ వ్యాప్తంగా కరోనా మహమ్మారి వ్యాప్తి చెందిన తరవాత కేంద్రం లాక్డౌన్ విధించిన తరవాత అందరి తలరాతలు తలకిందులయ్యాయి.కోట్ల రూపాయల ఆదాయ మార్గాలు ఒక్కసారిగా నిలిచిపోవడం, దాచుకున్న కొన్ని డబ్బులను పొదుపుగా ఖర్చు చేయడం,స్థిర చర ఆస్తులు అమ్మకాలు పడిపోవడంతో మార్కెట్లో అప్పులు ఇచ్చే పరిస్థితి ఒక్కసారిగా ఆగిపోయింది.అప్పటికే అప్పులు తీసుకున్న వారు తిరిగి ఇవ్వకపోవడం, అనారోగ్యాలతో చాలా మంది చనిపోవడం ఆసుపత్రుల పాలవడంతో ఇచ్చిన వారు డబ్బులు వసూలు చేసుకునే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ఇకపై ఎవరికి అప్పు ఇవ్వకూడదని అంతగా ఒక్కసారిగా వడ్డీ వ్యాపారాలు నిలిచిపోయాయి. భూములు కొనుగోలు చేసినా ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్ సైతం కుప్పకూడంతో అవసరానికి డబ్బులు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది.దీంతో మార్కెట్ అంతా ఆర్థిక మాంద్యంతో కొట్టుమిట్టాడుతోంది.

**-భూములున్నా..రాని భరోసా**

భూక్రయవిక్రయాలతో ఎక్కువ లాభాలు గడించవచ్చన్న నమ్మకంతో సామాన్యులు అధిక వడ్డీకి అప్పులు తెచ్చి మరీ భూములు కొన్నారు. రియల్ ఎస్టేట్ రంగం బాగా నడుస్తుందని,శ్రమ లేకుండా త్వరగా ధనవంతులు కావచ్చన్న ఆలోచనతో అప్పులు చేసి అడ్డగోలుగా భూములు కొనిపెట్టుకున్నారు.ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారం కుప్పకూలింది.రెండేళ్లుగా సరిగ్గా వ్యాపారంలో వృద్ధి లేకపోగా,కొనుగోళ్లు నిలిచి వారి ఆర్థిక పరిస్థితి ఆందోళకరంగా మారింది. అప్పులిచ్చిన వారి వేదింపులతో వారి పరిస్థితి మునిగిపోయే నావాలా మారింది.కోట్లు పెట్టి ఇళ్ల నిర్మాణాలు చేస్తే అవి ప్రస్తుతం విక్రయం కాక అప్పులకు వడ్డీలు చెల్లించలేక అవస్థలు పడుతున్నారు.

**-తాకట్టే ఆధారం..**

ఒకప్పుడు మాట మీద డబ్బులు వడ్డీకి ఇచ్చేవారు. బ్యాండ్ పేపర్లో,ఇతరత్రా కాగితాల మీదనే నమ్మకంతో వడ్డీ వ్యాపారం కొనసాగేది.ఇప్పుడు మార్కెట్ పరిస్థితులు,కొందరు తీరు సరిగా లేకపోవడంతో వ్యాపారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.అప్పు ఇవ్వాలంటే ప్లాట్ భూములు బంగారం తాకట్టు పెడితే గాని అప్పు పుట్టడం లేదు.అప్పు ఇచ్చే వారి పేరు మీద భూమి ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయించుడు, బ్యాంకుల్లో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టడం ద్వారానో అప్పులు తీసుకుంటున్నారు.తాకట్టు లేనిదే అప్పు దొరకని పరిస్థితి..బ్యాంకుల్లో ప్రతి రోజూ గోల్డ్లోన్ కోసం వందల మంది వరకు అప్పులు తీసుకుంటున్నట్లు బ్యాంకు అధికారులు తెలుపుతున్నారు.

## శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిస్తాం..

### దేశభక్తికి నిలువుటద్దం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ
### ఘనంగా డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి..
### మైలార్ దేవ్ పల్లి డివిజన్ పార్టీ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి





**రాజేంద్రనగర్,జూన్ 23 (సూర్యరేఖ)** దేశ సార్వభౌమాధికారాన్ని పరిరక్షించుకోవడం కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదానం చేశారని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పార్టీ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి అన్నారు.సోమవారం జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ గణేష్ నగర్ ప్రభుత్వ పాఠశాల,గగన్ పహాడ్,లలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బీజేపీ నాయకులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా మొక్కలు నాటారు.అనంతరం సూరెడ్డి వినయ్ రెడ్డి మాట్లాడుతూ...సమైక్య భారతదేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన భారతమాత ముద్దుబిడ్డ,జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు.భారత దేశ మొదటి ప్రధాని నెహ్రూ అవలబిస్తున్న విధానాలు నచ్చక కేంద్ర మంత్రి పదవి రాజీనామ చేసి “ఏక్ దేశ్ మే దో నిశాన్,దో ప్రధాన్,దో విధాన్ నహీ చలేగా”అంటూ సమైక్య భారతం కోసం ఆర్ ఎస్ ఎస్ సర్ సంఘ్ చాలక్ గురూజీ మార్గదర్శనంలో 1951 అక్టోబర్ 21వ తేదీన భారతీయ జన్ సంఘ్ పార్టీని స్థాపించిన మహానియుడని అన్నారు.భారత దేశంలో సంపూర్ణంగా విలీనమైన జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370కి వ్యతిరేకంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఉద్యమం ప్రారంభించారని కాశ్మీర్ కోసం ప్రాణాలనే త్యజించిన మహానీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు.సమైఖ్య భారత వని కోసం గాను ప్రాణాలర్పించిన త్యాగధనుడు డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు.పార్టీ శ్రేణులందరూ డా.శ్యాం ప్రసాద్ముఖర్జీ ఆశయ సాధన కోసం గాను అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎస్సి మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగి రవి,శీలం తిరుపతి రెడ్డి, వల్లూరి శ్రీనివాస్,బాబూజీ, నరేష్ ,దిలీప్ కుమార్,వెంకటరమణ గుప్తా,నర్సిరెడ్డి,గూడూరి ఆంజనేయులు బల్ల శ్రీనివాస్ యాదవ్ రామ్ ప్రసాద్ గౌడ్,గుడుపల్లి శేఖర్ గుప్తా,ఓం సింగ్,రామరావు, చంద్రశేఖర్,సాయి కిరణ్ గుప్తా,హరీష్ గుప్తా,అఖిల్ గుప్తా,కొండ శ్రవణ్ గుప్తా,రామ్ ప్రసాద్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ డివిజన్లో డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి..





**రాజేంద్రనగర్,జూన్23(సూర్యరేఖ)** అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్ గూడ వై జంక్షన్ వద్ద బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శ్యామ్ప్రసాద్ ముఖర్జీ బలిధాన్ దివాస్ ను నిర్వహించారు.వర్ధంతి కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ మల్లారెడ్డి,కొమురయ్య,సాబాద విజయ్ కుమార్ రాజశేఖర్ రమేష్ జయనంద్ రెడ్డి, జగన్,వెంకటరెడ్డి,రాజీవ్,సతీష్,లఖన్,రాము భరత్ విజయ్ స్వామి,శ్రీధర్ రెడ్డి,ప్రవీణ్,జితేందర్ సింగ్ నరేష్ అనురాధ శివరాజ్ రెడ్డి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బండారు దత్తాత్రేయ జీవితం ప్రజాసేవకే అంకితం

గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ

**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 23(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ హర్యానా రాష్ట్ర 18వ గవర్నర్ బండారు దత్తాత్రేయను మర్యాదపూర్వ కంగా కలిశారు. దత్తాత్రేయ చేతుల మీదుగా ఆయన జీవిత చరిత్ర పజాలకతే నా ఆత్మకథ పుస్తకాన్ని దేవర వంశీ తీసుకున్నారు.ఈ సందర్భ ముగా దేవర వంశీ మాట్లాడుతూ. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్య దర్శిగా 1980లో నియమి తులైనారని, 1981 నుండి 89 కాలంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పదవిలో ఉన్నారన్నారు. తొలిసారిగా సికింద్రాబాదు స్థానం నుంచి భారతీయ జనతా పార్టీ తరఫున 1991లో బండారు దత్తాత్రేయ లోక్‌సభ కు ఎన్నికైనారని తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా 1996,98 కాలంలో కొనసాగరని 1998,99 లో,2014లోను ఇదేస్థానం నుంచి భాజపా పక్షాన విజయం సాధించడం,రెండు సార్లు కేంద్ర మంత్రి మండలిలో స్థానం పొంది,కేంద్రంలో పలు పార్లమెంటరీ కమి టీలలో పనిచేశారు.వాజ్‌పేయి ఐ ఐ హయాంలో రైల్వే మంత్రిగా,మోదీ ప్రభుత్వంలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా బండారు దత్తాత్రేయ పనిచేశాడు. 20 19లో కేంద్ర ప్రభుత్వం హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా బండారు దత్తాత్రేయను నియమించిందని అన్నారు.





# బెల్లంపల్లి కూరగాయల మార్కెట్లోని నూతన దుకాణాలను అర్హులకి ఇవ్వాలి







భాజపా పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి

**బెల్లంపల్లి,జూన్23(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని కూరగాయల మార్కెట్ లోని నూతన దుకాణాలను అనర్హుల పేర్లను తొలగించి, అర్హులకు కేటాయించాలని కోరుతూ మార్కెట్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడి రమేష్,లు మాట్లాడుతూ...30,40 సంవత్సరాల నుండి కూరగాయల అమ్ముతూ ఎండనక వాననక జీవనం సాగిస్తున్న వారికి మార్కెట్లో షెటర్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ సంబంధించిన కౌన్సిలర్ భార్యలకు, బంధువులకు షట్టర్లు కేటాయించారు.కాంగ్రెస్ అండదండలతోనే ఈ అవకతవకలు జరిగాయని అన్నారు. అంతేకాకుండా ఏ రోజు వాళ్ళు కూరగాయల మార్కెట్లో అమ్మిన దాఖలు లేవని ఆరోపించారు. ముడుపులు తీసుకొని షాప్ లు కేటాయించాలని వారు ప్రశ్నించారు.వెంటనే అనర్హుల పేర్లను తొలగించాలని డిమాండ్ చేశారు.అర్హులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని,అర్హులైన నిరుపేద చిరు వ్యాపారుల పక్షాన కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్, తాండూర్ మండలం ఇంచార్జ్ మద్దెర్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు దూది ప్రకాష్,బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శంకర్,ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి కుని రాజుల అరవింద్,పట్టణ ఉపాధ్యక్షులు బాసబోయిన యుగేందర్,సల్లం సుమలత,పట్టణ కోశాధికారి సంతోష అగర్వాల్,చింతకింది లావణ్య,షేక్ గౌస్ బాబా కోదాటి కళావతి,రాజేశ్వరి,కార్యకర్తలు, కూరగాయల మార్కెట్ చిరువ్యాపారస్తులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి





**బెల్లంపల్లి,జూన్23 (సూర్యరేఖ)** అర్హులకు వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అఫ్జల్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి తహశీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు.ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని ఆరోపించారు.దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రేషన్ కార్డులు ఇతర పథకాల డాటా మా వద్ద లేదని రెవెన్యూ మున్సిపల్ అధికారులు అంటున్నారని, సరైన బాధ్యత లేనందున నిరుద్యోగుల పిల్లలకు, విద్యార్థులకు అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని,వెంటనే రేషన్ కార్డులు ఇందిరమ్మ పథకం త్వరగా అందించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండి అఫ్జల్,బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎలిగేటి శ్రీనివాస్,16వ వార్డ్ మాజీ కౌన్సిలర్ దేవసాని ఆనంద్,టిపీసీసీ మీడియా జిల్లా కన్వీనర్,కాంగ్రెస్ నాయకులు వెంగళ రాయమల్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు గుడిలకు నిధులు పెంచండి..

మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి పత్రం



**ఉప్పల్,జూన్ 23 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని దేవాలయాల్లో ప్రతి ఏటా బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గుడిలకు మంజూరు చేసే నిధులను పెంచాలని కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ తప్పకుండా పెంచుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,మహేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## నాచారం ఎరుకల బస్తీ ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించండి..

పరమేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన ఎరుకల బస్తీ వాసులు



**ఉప్పల్,జూన్23(సూర్యరేఖ)**నాచారం ఎరుకల బస్తీ ప్రభుత్వ పాఠశాల (అంగన్ వాడి కేంద్రం)అర్ధాంతరంగా పాఠశాల భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డికి సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఎరుకల బస్తీ ప్రజలు వినతిపత్రం అందజేశారు. పాఠశాల భవన నిర్మాణం పూర్తయ్యేలా నిధులు మంజూరు చేయించి స్థానిక ప్రజలకు న్యాయం చేయాలని వారు ఆయనకు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన పరమేశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పాఠశాల భవనం పూర్తయ్యేలా నిధులు మంజూరు చేయిస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతనకంటి రాజు,మహేష్ యాదవ్ గద్దక్రాంతి స్వామి సంతోష్ రెడ్డి,రాజుఎరుకల,సంజీవి ఏరుకల,ఏరుకలబస్తీ మహిళలు ఏరుకల బస్తీవాసులు,నాచారం ప్రజలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

ఉప్పల్ భగాయత్ ఏఈ.బి.కిరణ్ కుమార్ రెడ్డి




**ఉప్పల్,జూన్23 (సూర్యరేఖ)** శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 24వ తేదీ మంగళవారం 11 కె.వి.విజయపురికాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ బగాయత్ విద్యుత్ శాఖ ఏఈ.బి.కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో విజయపురికాలనీ,సాయిబాబా కాలనీ,సాయిరాంనగర్ కాలనీ న్యూశాంతి నగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.11 కె.వి.ఆర్టిపి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వివరించారు.ఆ సమయంలో వెంకటేశ్వర కాలనీ,ఉప్పల్ మెట్రో స్టేషన్ లైన్,రాజ్యలక్ష్మి థియేటర్ లైన్,సర్వేకాలనీ,కె.వి విద్యాలయ-1 పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# సబ్జిమండి వీధ స్కూల్ లో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు





**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 23 (సూర్యరేఖ)** కార్వాన్ సబ్జిమండి ప్రాంతంలోని వీధ స్కూల్ లో పాఠశాల కరస్పాండెంట్ ప్రశాంత్ కుమార్ ఆదేశాలతో ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మి పర్యవేక్షణలో గంగపుత్ర సంఘం కమ్యూనిటీ హాల్ ఆవరణలో శిక్షణ పొందిన యోగా మాస్టర్ మామిడి సురేష్ విద్యార్థిని,విద్యార్థులతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీరాభిమన్యు కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు గుడమని సదానంద్ హాజరై యోగా దినోత్సవ వేడుకలు ప్రారంభించారు. యోగా సెషన్లో విద్యార్థిని విద్యార్థులతో శ్వాస సంబంధిత వ్యాయామాలు ధ్యానం,వివిధ ఆసనాలు వేయించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ...యోగ వల్ల విద్యార్థులల్లో క్రమ శిక్షణ,జ్ఞాపకశక్తి పెంపొందుతుందని, ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఈ సంవత్సరం 'యోగా ఫర్ వన్ ఎర్త్,వన్ హెల్త్' అనే థీమ్తో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటునామని అన్నారు.

# భారతీయ జనతా పార్టీ చిల్కానగర్ డివిజన్ శాఖ నూతన కమిటీ ఎన్నిక





**ఉప్పల్,జూన్ 23(సూర్యరేఖ)** బిజెపి ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ బిజెపి నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం సాయంత్రం డివిజన్ అధ్యక్షులు దప్పు దత్తసాయి ఆధ్వర్యంలో డివిజన్ సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ డివిజన్ అధ్యక్షులు కాంటెస్టడ్ కార్పొరేటర్ గోనె శ్రీకాంత్ వైద్యుల వీరారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నూతనంగా భాధ్యతలు తీసుకుంటున్న వారు పార్టీ సిద్ధాంతం, ఆదర్శాలకు అంకితమై నీతి,నిజాయితీతో క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర,జిల్లా పార్టీ ఇచ్చే కార్యక్రమాలను తూచ తప్పకుండా నిర్వహించాలని,సహచర కార్యకర్తలను కలుపుకుని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని పార్టీ పటిష్టతకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం డివిజన్ అధ్యక్షులు దప్పు దత్తసాయి మాట్లాడుతూ...అన్ని విధాలుగా ఆలోచించి అని వర్గాల వారికి అవకాశం ఉండేవిధంగా డివిజన్ లోని కాలనీల నుంచి ప్రాతినిధ్యం ఇస్తూ నూతన కార్యవర్గంలో అవకాశం కల్పించడం జరిగిందన్నారు.ఇంకా డివిజన్ పరిధిలో పలు భాధ్యతలు ఉన్నాయని,పార్టీ కోసం కష్టపడి పని చేసినవారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని దప్పు దత్తసాయి అన్నారు. నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిలుగా తన్నీరు కొండల్ రావు పెరుమాళ్ శివ కుమార్ ఉపాధ్యక్షులుగా పిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ పారు పాటి రాంరెడ్డి బోధనం అశ్వన్ కుమార్,దొంతి ప్రభావతి సెక్రటరీలుగా మడిపడిగే శ్రీనివాస్ పోలోజు శ్రీనివాస్ చారి,గంజి శ్రీకాంత్ బి.శ్రీరాములు యాదవ్,సింగం కవిత కోశాధికారిగా నెల్లూరి మల్లికార్జున్ శర్మ,లు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ ఆడెపు అంజయ్య ఆరగంటి రాజేష్,కావాలి నర్సింహ్మా బొమ్మ రమేష్,మాధవేని మమత గుర్రాల మల్లేష్, సీకూరి కృష్ణ ముదిరాజ్,సుమన్ నాయక్, కాసుల రామకృష్ణ గౌడ్,కొప్పులలో శేఖర్ పాస్తం సురేష్ నాంపల్లి అశోక్,ఎక్కలదేవి నర్సింహ్మాలు, పోనబోయిన సుధాకర్,చిన్నబోయిన అనిల్,మైదం సిద్ధిరాజు,బి.రామరాజు,వేంకటేష్ యాదవ్,కొట్టం ఉపేందర్ రెడ్డి,రాంపే కవిత శ్యామల,జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేటలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్.....





**నిజాంపేట,జూన్23(సూర్యరేఖ)** మండల కేంద్రంలో రైతు గర్గుల రవితేజ అతని ఆరు ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో సోమవారం జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్, రామాయంపేట వ్యవసాయ ఉప సంచాలకులు రాజ్ నారాయణ,చేతుల మీదుగా ప్లాంటేషన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి మాట్లాడుతూ...మెదక్ జిల్లా ఆయిల్ పామ్ తోటల సాగుకు అనుకూలంగా ఉందని,ఐఐఓపిఆర్ ఆయిల్ పామ్ పరిశోదన స్థానం,పెదవేగి శాస్త్రవేత్తలు జిల్లాను సందర్శించి ధృవీకరించగా 2023-24 సంవత్సరం నుండి జిల్లాలో ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించడం జరిగింది. మెదక్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు నిమిత్తం రైతులకు మొక్కలు సరాఫరా చేయుటకు ఎం/ఎస్ లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీ వారు చల్మెడ గ్రామం నిజాంపేట మండలంలో 40 ఎకరాల స్థలంలో నర్సరీని స్థాపించారు.9 9 మీటర్ల దూరంలో త్రికోణ ఆకార పద్దతి (ట్రయింగులర్ మెథడ్)లో మొక్కలు నాటుకోవడం వలన ఒక్క ఎకరానికి 57 మొక్కలు వస్తాయని,ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టు రైతులకు మొక్కలపై 11,001/- రాయితితో పాటు నాలుగు సంవత్సరములు తోట నిర్వహణ,అంతర పంటల సాగు కొరకు ఎకరాకు సంవత్సరానికి రూ.4,200/- చొప్పున మొత్తంగా రూ.16,800/- రాయితీ సొమ్మును రైతుల ఖాతాకు జమ చేయడం జరుగుతుందన్నారు. ఆయిల్ పామ్ పంట దేశంలో ఏ పంటకి లేని విధంగా చట్టం ద్వారా,ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా సంబధిత కంపెనీ కొనుగోలు చేస్తారని,కోతుల బెడద లేని పంట కాబట్టి రైతులందరూ ముందుకు వచ్చి ఆయిల్ పంట సాగు చేపట్టాలని కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,హెచ్ ఓ రచన,లీవ్ ఫామ్ కంపెనీ మేనేజర్ కృష్ణారావు డివై మేనేజర్ అశోక్, ప్రశాంత్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీలత, రమ్య మౌనిక,ఎఫ్ఓ మధు,తదితరులు పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ సందర్భంగా చెట్ల మొక్కలు నాటిన నాయకులు



**నిజాంపేట,జూన్23(సూర్యరేఖ)** మండల కేంద్రంలో సోమవారం బిజెపి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా చెట్ల మొక్కలు నాటి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...భారతదేశానికి అసలైన జాతీయత భావనను పరిచయం చేసిన మహనీయుడు భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా మొక్కలు నాటి ఘన నివాళులు అర్పించామన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ మహంకాళి నరేష్,ఉపాధ్యక్షులు సిద్దిరాంరెడ్డి,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ గౌడ్,బూత్ అధ్యక్షులు గజం రాజు,నాగరాజు నర్సింలు,ఎల్లం,తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల కుర్మలు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని గాంధీభవన్ ముందు గొర్రెలతో యాదవుల నిరసన..



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 23(సూర్యరేఖ)** నాంపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గొల్ల కుర్మలు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని కోరుతూ గొర్రెలతో గాంధీ భవన్ ముందు ఆందోళన చేశారు.గొర్రెలకు జీవిత భీమా కల్పించాలని,నట్టల మందులు పంపిణీ చేయాలని గొల్ల కుర్మ యాదవులు ఆందోళనకు చేశారు.మొత్తం 30 గొర్రెలు,ఐదు మేకలతో యాదవ సామాజిక వర్గానికి చెందిన కొందరు గాంధీభవన్ ను ముట్టడించారు.తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆఖరికి మూగ జీవాలని కూడా చూడకుండా గొర్రెలను కూడా అరెస్టు చేయించాడని గొల్ల కుర్మలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జస్వల్ కమిటీ సిఫారసులు సమాన పనికి సమాన వేతనం తీర్పును పాటించని రాష్ట్ర ప్రభుత్వం..



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్23(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్,కాంట్రాక్ట్,కంప్యూటర్ ఆపరేటర్లు,క్లర్కులు,హెల్త్ వర్కర్లు మొదలైన అనేక ఉద్యోగులు,రెగ్యులర్ ఉద్యోగులతో సమాన పనులు చేస్తూ ఉన్నారని,అయినా వారి వేతనాలు ఉద్యోగ భద్రత,పర్యవేక్షణలో తీవ్ర వివక్ష కొనసాగుతోందని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ రాజమ్మద్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జస్వల్ కమిటీ రాష్ట్ర స్థాయిలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేసి,వీరికి సముచిత వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసిందన్నారు.భారత సుప్రీంకోర్టు కూడా సమాన పనికి సమాన వేతనం అనేది కాన్స్టిట్యూషనల్ హక్కు అని నిర్ధారించిందని,పంజాబ్ లో 2016లో ఈ తీర్పులో స్పష్టంగా పేర్కొందని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ తీర్పును అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని జస్వల్ కమిటీ సిఫారసులను కూడా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పట్టించుకోవడం లేదని,ఇది రాష్ట్రంలో వేలాది మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్న చర్యగా భావించబడుతుందన్నారు.

**-తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి..**

జస్వల్ కమిటీ నివేదికను అమలు చేయాలి,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం "సమాన పనికి సమాన వేతనం" నిబంధనను అమలు చేయాలి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి స్పష్టమైన టైంఫ్రేమ్ ప్రకటించాలి,వేతన వివక్షను తొలగించాలి,ఉద్యోగ భద్రత కల్పిస్తూ రాష్ట్ర ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటుకు కసరత్తు చేపట్టాలి,ఈ సమస్యల పరిస్కారంపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే,రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.జాతీయ హక్కుల పరిరక్షణకు ఉద్యోగ సంఘాలు ఏకతాటిపైకి వస్తాయన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ





**నిజాంపేట,జూన్23(సూర్యరేఖ)** మండల కేంద్రంతో పాటు,చల్మెడ,గ్రామాలలో సోమవారం ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదలకు ఇల్లు కట్టించాలనే కృతనిశ్చయంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.బీఆర్ఎస్ పార్టీ పదేండ్లలో చేయని అభివృద్ధి కాంగ్రెస్ రెండేళ్లలో చేసి చూపిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు నర్సింలు,వెంకట నరసింహారెడ్డి కాంగ్రెస్ నాయకులు నసీరుద్దీన్ పంజా మహేందర్ వై. వెంకటేశం,బాజా రమేష్ చల్మెడ మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్ అంజాగౌడ్ సిద్దాగౌడ్,సామల మహేష్,రాజేందర్ గౌడ్,భూమా గౌడ్,బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు





**ఉప్పల్,జూన్23(సూర్యరేఖ)** చిల్కానగర్ చౌరస్తాలో సోమవారం జనసంఘ్ వ్యవస్థాపకులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి చిలుకానగర్ డివిజన్ అధ్యక్షులు డప్పు దత్తసాయి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు,మాజీ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ...దేశ సమైక్యత యజ్ఞంలో సమిధ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని,దేశంకోసం ప్రాణాలర్పించిన గొప్ప మహనీయుడని అన్నారు. దేశంలో జాతీయ భావాలు కలిగిన హిందుత్వవాద రాజకీయ పార్టీని స్థాపించిన వ్యక్తి జనసంఘ్ వ్యవస్థాపకులు దేశంలో కాంగ్రెస్ పార్టీకీ ప్రత్యామ్నాయ శక్తిగా తయారు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తూ వారు జనసంఘ్ ను స్థాపించారు.తర్వాత జనసంఘ్ రూపతరం చెంది భారతీయ జనతా పార్టీ గా అవతరించిందన్నారు. కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు చేయాలని ఏక్ దేశమే దోప్రధాన్,దో నిషాన్,దో విధన్ నహీ ఛలేగా..నహీ ఛలేగా..అంటూ ఉద్యమం చేశారని గుర్తు చేశారు.ఒకే దేశంలో ఇద్దరు ప్రధానులు ఉండకూడదని,చలో కాశ్మీర్ పేరిట ఉద్యమం నిర్వహించి కాశ్మీర్ లో జాతీయ పతాకాన్ని ఏగురవేసే క్రమంలో వారు బలిదానం కావడం జరిగింది. దేశంకోసం ప్రాణాలర్పించిన నిజమైన దేశభక్తుడికి నివాళులర్పిద్దాం వారిని మనమందరం స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాయల సతీష్,తన్నీరు కొండల్ రావు పిట్ల శ్రీనివాస్,సీకూరి కృష్ణ ముదిరాజ్, పోలోజు శ్రీనివాస్ చారి,పెరుమాళ్ శివ కుమార్ నాంపల్లి అశోక్ ప్రజాపతి పోనబోయిన సుధాకర్ సుమన్ నాయక్,తమ్మల సాయికుమార్, సాహు,కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ వెలుగుగుట్టలో ఘనంగా శ్రీహాతీరాం భావాజీ 595వ జయంతి వేడుకలు





**ఉప్పల్,జూన్23(సూర్యరేఖ)** ఉప్పల్ స్టేడియం ప్రక్కన గల వెలుగుగుట్ట మీద"శ్రీ సేవాలాల్ ఆలయ కమిటి"ఆద్వర్యంలో జరిగిన శ్రీ హాతీరాం భావాజీ 595వ జయంతి వేడుకలకు వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా భీమా నాయక్ హాజరై భోగ్ బండారో నిర్వహించారు.ఈ సందర్భంగా భూక్య భీమానాయక్ లంబాడా బంజార ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శులు మాలు నాయక్, పడితీయ నాయక్,లు మాట్లాడుతూ. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామీ వారికి బాలాజీ నామకరణం చేసి,తన భక్తీ పారవశ్యంతో బాలాజీ వారితో పాచికలు అడి పాడి మైమరపించి,భక్తీతో బాలాజీ వారినే ఓడించి పవిత్రతను చాటిన మహాన్ తపస్వి శ్రీహతీరంభవాజి అని అన్నారు.శ్రీ హాతిరం బావాజీ వద్ద ఏ కోరికా కొరబడుతుందో అది నెరవేరుతుందని,వరంతో పవిత్రతను చాటిన యోగీ. తిరుమల ఏడుకొండల పుణ్యక్షేత్రం పాలకుడిగా తిరుమలను రక్షిస్తూ,శ్రీవారి నిత్య కళ్యాణం,నిత్యా అన్నదానం ,నిత్యా పారాయణం సుప్రభాత సేవ, గరుడసేవ వంటి ఎన్నో రకాల నియమాలను ఆచరణలో పెట్టిన పరమభక్తుడు శ్రీహాతీరం భవాజీ అని అన్నారు.మాలు నాయక్ మాట్లాడుతూ... ఉప్పల్ స్టేడియం ప్రక్కన గల 60సంవత్సరాల నుండి పూజలు నిర్వహిస్తున్న 4 ఎకరాల వెలుగుగుట్ట మీద హాతీరాం బావాజీ పవిత్ర పుణ్య క్షేత్ర అబివృద్ధికి రూ. 50 కోట్ల నిధులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు,లకు విన్నవించారు. ప్రభుత్వం అధికారికంగా హాథిరం భవాజీ జయంతి నిర్వహించి,సేవలవు దినంగా ప్రకటించాలన్నారు. ధూప దీప నైవేద్యానికి సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్లు మంచానాయక్,పడిత్య నాయక్ రవి బుక్య, కోశాధికారి ధనవత్ లింగ నాయక్,కమిలి బాయ్, బాన్ని బాయ్ భూక్యా శంకర్ నాయక్ తేజవత్ కిషోర్ జాదవ్,గనియా నాయక్ సాంబ నాయక్ సుమన్ నాయక్,కార్తీక్ నాయక్ చంటి నాయక్ రాంచేందర్ నాయక్ పాండు నాయక్ ఉద్యోగులు మహిళలు, జాతి పెద్దలు యువత,లంబాడి గిరిజన ఐక్య వేదిక కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆర్టికల్ 370 రద్దుకు శ్యాంప్రసాద్ ముఖర్జీ కృషి..

**డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దాం..**

**శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి..**

**కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి**



**కామారెడ్డి,జూన్23(సూర్యరేఖ)**దేశంలో ఒకే పౌరసత్వం,కాశ్మీర్‌లో అవరోధంగా ఉన్న ఆర్టికల్ 370 రద్దు కోసం శ్యాం ప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా కృషి చేశారని కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణరెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజు అధ్యక్షతన జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణరెడ్డి హాజరై డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.

**అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...**

దేశం నుంచి కాశ్మీర్‌ను విడదీసేందుకు ఉన్న ఆర్టికల్ 376 రద్దు కోసం 1953లోనే శ్యాంప్రసాద్ ముఖర్జీ పోరాడారని గుర్తు చేశారు.ఒకే దేశం ఒకే చట్టం,ఒకే జాతీయ చిహ్నం అని చాటిచెప్పిన మహనీయుడు ముఖర్జీ అని వక్తలు కొనియాడారు.శ్యాం ప్రసాద్ ముఖర్జీ నాటి ఎమర్జెన్సీకి వ్యతిరేక పోరాటం చేసిన ఆధ్యుడని అన్నారు.

## నేడు హబ్సిగూడ జంక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**హబ్సిగూడ విద్యుత్ శాఖ ఏఈ గణేష్**




**ఉప్పల్,జూన్ 23 (సూర్యరేఖ)**శాఖపరమైన మరవతుల కారణంగా ఈనెల 24వ తేదీ మంగళవారం 11 కెవి స్నేహపురి కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు హబ్సిగూడ విద్యుత్ శాఖ ఏఈ వి.గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆ సమయంలో స్నేహపురి కాలనీ,పిఅండ్ టీకాలనీ విఎస్ టికాలనీ,భవానినగర్ స్ట్రీట్ నెంబర్ 3,4,5,శ్రీనగర్ కాలనీ,నాచారం మెయిన్ రోడ్ నుండి హెచ్ డిబిఎఫ్ బ్యాంకు,మజీద్ వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.లెవెన్ కె.వి నాచారం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి చేస్తున్నట్లు ఏఈ తెలిపారు.ఆ సమయంలో కాకతీయ నగర్- సీట్ -1,2 ,పి అంటే కాలనీ,హరిజన బస్తి,హబ్సిగూడ మెయిన్ రోడ్,ఎస్ ఆర్ కాంప్లెక్స్ తదితరు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ గణేష్ విజ్ఞప్తి చేశారు.

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డికి ఘనంగా సన్మానం..



**కామారెడ్డి,జూన్23(సూర్యరేఖ)**టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బద్దం ఇంద్రకరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు,కామారెడ్డి నియోజకవర్గ మండల అధ్యక్షులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ...నాపై నమ్మకంతో పదవి ఇచ్చిన ఏఐసీసీ,పిసిసి,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుల గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నౌసిలాల్ నాయక్,గూడెం శ్రీనివాస్ రెడ్డి, భీమ్ రెడ్డి,సుతారి రమేష్,అనంత రెడ్డి,యాదవ రెడ్డి, రెడ్డిపేట నర్సాగౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్,ఐరేని సందీప్ రాజా గౌడ్. అబ్రబోయినా స్వామి,తిరుమల గౌడ్.లక్కపతిని గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# బీరప్పగడ్డ రేషన్ షాప్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,జూన్23(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ లోని బీరప్పగడ్డ,బీరప్ప ఆలయం ఎదురుగా ఉన్న జాతీయ ఉత్పత్తి పౌరసరఫరాల పంపిణీ కేంద్రం షాప్ నంబర్ (3302007)ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం అక్కడ ఉన్న లబ్ధిదారులతో మాట్లాడుతూ...ప్రభుత్వం ద్వారా వచ్చే సన్నబియ్యం సక్రమంగా సరఫరా చేస్తున్నారా లేదా అన్న విషయాన్ని తెలుసుకోవడం జరిగింది. రేషన్ షాప్ లో ఉన్న సన్న బియ్యాన్ని పరిశీలించారు.రేషన్ షాప్ యజమానికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని నిర్ణీత సమయంలో సన్న బియ్యం పంపిణీ జరగాలని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ బంటి గౌడ్,గొరిగె మల్లేష్, కొంద్రు హనుమంతు నిరంజన్,రామ్ రెడ్డి,ఐలేష్ యాదవ్,బర్ల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం గుర్తింపు పొందిన బాలానగర్ సీతాఫలం రాష్ట్ర 19వ భౌగోళిక గుర్తింపు కోసం దరఖాస్తు

### భారతదేశ గొప్ప ప్రాంతీయ జీవవైవిధ్యాన్ని మరింత హైలైట్ చేస్తుంది..

### పండ్ల ప్రత్యేకమైన ఉద్యాన-స్వరూప లక్షణాలను ధృవీకరించడంలో డాక్టర్ పిడిగం సైదయ్య కీలక పాత్ర..







**రాజేంద్రనగర్,జూన్23(సూర్యరేఖ)** తెలంగాణ ఉద్యాన ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా,ప్రఖ్యాత బాలానగర్ సీతాఫలం అధికారికంగా 23 జూన్ 2025న క్లాస్ 31 కింద భౌగోళిక సూచిక (జిఐ)రిజిస్ట్రేషన్ కోసం వ్యవసాయ ఉద్యానవన ఉత్పత్తులను కవర్ చేసే జిఐ దరఖాస్తు సంఖ్య 1569తో దాఖలు చేయబడింది.ఈ దాఖలు తెలంగాణ నుండి 19వ జిఐ దరఖాస్తును సూచిస్తుంది.ఇది రాష్ట్రం తన ప్రత్యేక ఉద్యాన గుర్తింపును సంరక్షించడానికి ప్రోత్సహించడానికి పెరుగుతున్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.నాబార్డ్ (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్)నుండి నిధుల సహాయంతో మూడు కీలక రైతు ఆధారిత సంస్థల తరపున దృఢ నిశ్చయంతో4పికి చెందిన జిఐ ప్రాక్టీషనర్ సుభాజిత్ సాహ ఈ దరఖాస్తును దాఖలు చేశారు. ముఖ్యంగా ఈ అప్లికేషన్‌ను సాంకేతికంగా శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న డాక్టర్ పిడిగం సైదయ్య రూపొందించారు.శాస్త్రీయ డాక్యుమెంటేషన్‌ను సంకలనం చేయడంలో పండ్ల ప్రత్యేకమైన ఉద్యాన-స్వరూప లక్షణాలను ధృవీకరించడంలో డాక్టర్ సైదయ్య కీలక పాత్ర పోషించారు. బాలానగర్ సీతాఫలం మందపాటి తొక్క,అధిక గుజ్జు కంటెంట్,కనీస విత్తనాలు,సహజంగా తీపి రుచి, దీర్ఘకాలం నిల్వ ఉండే తో కూడి ఇతర రకాల నుండి దీనిని వేరు చేసే లక్షణాలు కలిగి ఉంది.తాజా వినియోగం,పారిశ్రామిక ప్రాసెసింగ్ రెండింటికీ అత్యంత అనుకూలంగా ఉంటాయి. దీని ప్రత్యేకత అడవి అటవీ పెరుగుదల,దేశీయ సాగు మరియు సరిహద్దు తోటలతో సహా ఈ ప్రాంతం యొక్క విభిన్న ఉద్యాన-వాతావరణ పరిస్థితులకు సరిపోతుంది. ఇవన్నీ పండ్ల విలక్షణమైన నాణ్యత వాణిజ్య సాగుకు దోహదం చేస్తాయి. భారతదేశంలోని బీడ్ సీతాఫలం (మహారాష్ట్ర) సియోని సీతాఫాల్ (మధ్యప్రదేశ్) కాంకేర్ సీతాఫలం (ఛత్తీస్‌గఢ్)వంటి జిఐ రక్షణ పాటు నమోదు చేసిన 4వ జిఐ ఇది.ఇది భారతదేశ గొప్ప ప్రాంతీయ జీవవైవిధ్యాన్ని మరింత హైలైట్ చేస్తుంది.నాబార్డ్ మద్దతుతో మరియు రైతు సమిష్టి..నేతృత్వంలోని ఈ జిఐ చొరవ,అధికారిక గుర్తింపు అట్టడుగు స్థాయిలో విలువను ఎలా సృష్టించగలదో నొక్కి చెబుతుంది. అదే సమయంలో అధిక-నాణ్యత మూల-అనుసంధాన ఉత్పత్తులకు కేంద్రంగా తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేస్తుంది. ఈ వాదనకు మద్దతు ఇవ్వడానికి అవసరమైన శాస్త్రీయ ఆధారాలను అందించడంలో శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాలయం యొక్క ప్రమేయం చాలా ముఖ్యమైనది" అని శ్రీ సాహ అన్నారు. మంజూరు చేసిన తర్వాత, జిఐ ట్యాగ్ చట్టపరమైన రక్షణను అందిస్తుంది.బ్రాండ్ గుర్తింపును బలోపేతం చేస్తుంది.బాలానగర్ కస్టర్డ్ ఆపిల్‌కు ప్రీమియం దేశీయ,అంతర్జాతీయ మార్కెట్ యాక్సెస్‌ను అందిస్తుంది.ఇది అధీకృత వినియోగదారు నమోదు,నిర్మాణాత్మక ప్యాకేజింగ్ మరియు మూల-ఆధారిత మార్కెటింగ్ వ్యూహాలకు పునాది వేస్తుంది.స్థానిక రైతులను శక్తివంతం చేస్తుంది.స్థిరమైన గ్రామీణ అభివృద్ధికి మద్దతు ఇస్తుంది.ఈ దరఖాస్తు ప్రస్తుతం భారతదేశ భౌగోళిక సూచికల రిజిస్ట్రీ సమీక్షలో ఉంది.శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి ఆదేశాల మేరకు,ఈ ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్,ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య, బాలానగర్ సీతాఫలం పండించే ప్రాంతాల నుండి అవసరమైన సమాచారాన్ని సేకరించారు.బాలానగర్ సీతాఫలం సాగు ప్రాంతాలను పరిశీలించి,రైతులు, సాగుదారులతో కలిసి పని చేశారు.తెలంగాణలోని వారసత్వ ఉద్యానవన పంటలను రక్షించడానికి విశ్వవిద్యాలయం కృషి చేస్తోందని,మరో 6 ఉద్యాన పంటలు ఉన్నాయని,క్షేత్ర పరిశోధనలు రైతులతో చర్చించి,తర్వాత వీటిని దాఖలు చేస్తామని స్కల్చు వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజి రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలోని సీతాఫలం రైతులు సాగుదారుల జీవన ప్రమాణాలను పెంచడానికి, గ్రామీణ వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను పెంపొందించడానికి ఈ ప్రాజెక్టు ద్వారా నాబార్డ్ కృషి చేస్తోందని నాబార్డ్ సీజీఎం.ఉదయ భాస్కర్ తెలిపారు.బాలానగర్ సీతాఫలం అధ్యయనం బృందంలో మహబూబ్‌నగర్ డిడిఎం పి. మనోహర్ రెడ్డి ఉన్నారు.

## దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన మహా మనిషి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ..

**భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా మాజీ అధ్యక్షులు వి.పాండు యాదవ్**



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్23(సూర్యరేఖ)** గోషామహల్ నియోజకవర్గం గన్‌ఫౌండ్రీ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దివంగత డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీజీ బలిదాన్ దివస్ పురస్కరించుకుని జాతికి ఆయన చేసిన అపారమైన కృషిని స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా మాజీ అధ్యక్షులు వి.పాండు యాదవ్ పాల్గొని డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వి.పాండు యాదవ్ మాట్లాడుతూ..దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన జనసంఘ్ వ్యవస్థాపకులు,గొప్ప దేశ భక్తుడు,డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని ఆయన సేవలను స్మరించుకున్నారు.నివాళ్లు అర్పించిన వారిలో పార్టీ,పార్టీ అనుబంధ సంగాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొలెరో వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి..



**బెల్లంపల్లి,జూన్23 (సూర్యరేఖ)**బెల్లంపల్లి గాంధీనగర్ పోచమ్మ ఆలయం ఎదుట జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో తాండూర్ మండలం కొత్తపల్లికి చెందిన వొడ్నాల వెంకటేశ్ (58) మృతి చెందినట్లు టూటౌన్ ఎస్సై మహేందర్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..వెంకటేశ్ కూలీ పనుల కోసం బెల్లంపల్లికి వచ్చాడని,రోడ్డు దాటుతుండగా బొలెరో వాహనం వేగంతో ఢీకొట్టడంతో తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ మేరకు టూ టౌన్ ఎస్సై మహేందర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బీడీ కార్మికుల ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్‌పై చర్యలు కోరుతూ తాహసిల్దార్‌కు వినతి..



**రామాయంపేట,జూన్23(సూర్యరేఖ)** బీడీ కార్మికులకు కేటాయించిన ప్లాట్లను,అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ యాదవ సంఘం నాయకులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దారు రజనీ కుమారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు బసన్నపల్లి రాజు యాదవ్ మాట్లాడుతూ...అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని,అలాగే బీడీ కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడిన వారిని శిక్షించాలని వారు కోరారు.తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని యాదవ సంఘం నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాడేం మల్లయ్య,ఎర్రగొల్ల రమేష్, ఎర్రగొల్ల స్వామిలు ఉన్నారు.

## రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన బిజెపి నాయకులు..




**రామాయంపేట,జూన్23(సూర్యరేఖ)**రామాయంపేట పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద బిజెపి పట్టణ అధ్యక్షుడు శీలం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ...వికసిత్ భారత్ ప్రధాన లక్ష్యంగా సేవ,సుపరిపాలన,పేదల సంక్షేమానికి పెద్దపేట వేస్తూ దేశాన్ని అభివృద్ధి చేస్తున్న దేశ ప్రధాని మోడీ 11 సంవత్సరాల పాలన పూర్తి అయిన సందర్భంగా రైతు సంక్షేమం,నారి శక్తికి కొత్త ఉత్తేజం,మధ్యతరగతి జీవనం సులభతరం,అందరికీ అందుబాటులో ఆరోగ్యం, మొదలగు విషయాల గురించి ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో చర్చించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతల శేఖర్,శంకర్ గౌడ్,వెలుముల రమేష్,మన్నె ప్రవీణ్ రాజు,అక్కల అనిల్,నాగరాజు,కటిక కార్తీక్,లావణ్య,బాసం అనిల్,అక్కల అనిల్,నిమ్మల స్వామి,ఉట్ల రవి, కన్నయ్య,సిద్దార్థ,బిజెపి కార్యకర్తలు,పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీళ్ల కోసం ఖాళీ బిందెలతో భారీగా నిరసన

**15 వార్డు కాలనీవాసులు రోడ్డు మీద నిరసన**

**గ్రామ సర్పంచ్ రెండు రోజుల్లో పరిష్కరిస్తాం**

**కౌతాళం :** గత 12. 14 రోజుల నుంచి నీళ్ళు లేక విలవిల లాడిపోతున్నామని ఎన్నోసార్లు సచివాలయం కెళ్ళి ఫిర్యాదు చేశామని అయినా అప్పటికి మాత్రమే చేస్తాం చూస్తాం అన్నారు తప్ప గత 14 రోజుల నుంచి నీళ్లు అందించలేకపోయారని అందుకే బిస్మిల్లా సర్కిల్లో ఖాళీ బిందెలతో కుర్చీలు కూర్చుని నిరసన తెలుపుతున్నామని 15 వార్డు కాలనీవాసులు వారి ఆవేదన తెలిపారు. వారు మాట్లాడుతూ 10 12 రోజుల నుంచి నీళు లేక వచ్చిన కొన్ని నీళ్లకే పరిమితం అవుతుందని ఆ నీళ్లు తాగలేక కడుక్కోలేకపోతున్నామని నీళ్లు ఫిల్టర్ లేక వస్తున్నాయని అందులో పురుగులు , బురద నీళు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలో ఎన్నోసార్లు విన్నవించుకున్నామని అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని కాలనీ మహిళలు తమ గోడును వెళ్ళబుచ్చారు.

# నాచారం డివిజన్లో పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్





**నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్**

**ఉప్పల్,జూన్ 23 (సూర్యరేఖ)** వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజా ఆరోగ్యం, పారిశుద్ధ్య విషయంలో కలిగే ఇబ్బందులు సమస్యలపై దృష్టి సారించి"ముందస్తు వర్షాకాల ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజనశేఖర్ సోమవారం ప్రారంభించారు. నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్,కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్,లు సంయుక్తంగా కార్యక్రమాన్ని ఇందిరానగర్ లో ప్రారంభించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...డివిజన్లోని అన్ని కాలనీలలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ సోమవారం నుండి మూడు రోజులు జరుగుతుందని తెలియజేశారు. సోమవారం నాచారంలోని ఇందిరానగర్ వీధులను శుభ్రం చేసి ప్రత్యేక వాహనాల ద్వారా చెత్తను,గ్రీన్ వేస్ట్ తొలగించడం జరిగింది.రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు, ప్రమాదకరంగా ఉన్నటువంటి చెట్ల కొమ్మలను తొలగించినట్లు తెలియజేశారు. ప్రజలు తమ ఇండ్ల, వ్యాపార స్థలాల నుండి వెలువడే చెత్తాచెదారాన్ని, ఇంటి నిర్మాణ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడకపోయకుండా జిహెచ్ఎంసి ఆటో వారికే అందించడం ద్వారా వర్షాకాలంలో వచ్చే అంటువ్యాధులు,విష జ్వరాల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఇంటి పరిసరాలలో నీరు నిలవకుండా దోమలు అభివృద్ధి చెందకుండా చూసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ ఎంటమాలజీ విభాగము నుండి ఏ.ఈ.రమేష్ ఈఎఫ్.ఏ.పరమేష్, యు.బి.డి సూపర్వైజర్ శ్రీనివాస్,రామ్ కి సంస్థ సూపర్వైజర్ నవీన్ రెడ్డి,డబ్ల్యూఎఫ్.ఏ.గౌరీ,జవాన్ సురేష్ ఎస్ఎఫ్ఏ. యాకస్వామి,ఇన్చార్జ్ ఎస్.ఎఫ్.ఏ భూలక్ష్మి పారిశుద్ధ్య సిబ్బంది బీఆర్ఎస్ నాయకులు కట్ట బుచ్చన్నగౌడ్ గియాసుద్దీన్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మైసిగండి మైసమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్న యూత్ కాంగ్రెస్ నేతలు





**పాల్గొన్న ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్**

**ఉప్పల్,జూన్ 23 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్,మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనరెడ్డి మైసిగండి మైసమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్న సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, యువజన కాంగ్రెస్ నాయకులతో ఆత్మీయ కలయిక జరిగింది.గత పది సంవత్సరాల నుండి యువజన కాంగ్రెస్ లో వివిధ హోదాల్లో పనిచేసిన సందర్భాలను గుర్తుచేసుకోవడం జరిగింది. మైసిగండి మైసమ్మ తల్లి సాక్షిగా 10 సంవత్సరాలు యువజన కాంగ్రెస్ లో పని చేసిన ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ లతో మాట్లాడి నామినేట్,స్థానిక ఎలక్షన్లో ప్రతి ఒక్కరికి స్థానం కల్పిస్తానని మాట ఇవ్వడం జరిగింది.

# బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రామయంపేట,జూన్23(సూర్యరేఖ)** రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమ్మరి రమేష్ చారి మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మా గ్రామంలో అభివృద్ధి శూన్యంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని, బీఆర్ఎస్ నాయకులు మాత్రం ప్రభుత్వం తీరుపట్ల లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఖండించారు.ప్రస్తుతం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో గ్రామం లో దాదాపు రూ.55 లక్షలతో సిసి రోడ్లు, రూ.4 లక్షల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,27 ఇందిరమ్మ ఇండ్లు,కమ్యూనిటీ హాల్ సాంక్షన్, ఎల్ఓసిలు సీఎంఆర్ఎఫ్,లు,బడులకు ఆర్థిక సాయం వంటివి చేస్తూ గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నామన్నారు.అదే మీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాజకీయ నాయకులు కాంట్రాక్ట్ వర్కులు చేస్తూ ప్రతి పని కూడా ప్రజలకు



ఉపయోగపడే విధంగా పూర్తి చేయకుండా మధ్యలోనే వదిలేసిన వైకుంఠధామం మార్కెట్ యార్డు, గ్రామపంచాయతీ బిల్డింగ్,స్కూల్లో టాయిలెట్స్ కిచెన్ షెడ్,క్రీడా ప్రాంగణం ,కమ్యూనిటీ హాల్ వంటి వాటిని మరొకసారి బీఆర్ఎస్ నాయకులకు గుర్తు చేయడం జరుగుతుందన్నారు.బీఆర్ఎస్ 10 సంవత్సరాల ప్రభుత్వ హయాంలో చేయలేని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల వ్యవధిలోనే చేసిందని, బీఆర్ఎస్ నాయకులు జీవించుకోలేక పోతున్నారని వాపోయారు.అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ద్యాగల సిద్ధరాములు,కాట్రియాల సిద్ధిరాములు ఎల్లం శ్యాములు కుమార్,పెంటయ్య సిద్దారెడ్డి ల్లనరేష్ సతీష్,రాజు,కమల్,కిష్టయ్య, సందీప్ రాజయ్య శివ,తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్.డి.ఓగా బాధ్యతలు స్వీకరించిన రామ్మోహన్



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,జూన్23(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ గా సోమవారం రామ్మోహన్ పూర్తి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అడవుల రక్షణ తమ బాధ్యతగా వ్యవహరించాలని అక్రమార్కులకు ఎలాంటి తావు ఇవ్వకూడదని,టైగర్ జోన్ ప్రాంతం ఉండడం వల్ల అందరూ తమ కర్తవ్యాన్ని తాము సజావుగా చేసుకుంటూ వెళ్లాలని సూచించారు.అక్రమంగా ఇసుక రవాణా,కల్ప రవాణా,అడవి జంతువుల వేటలపై నిఘా ఉంచాలని,ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇప్పుడు బాధ్యతలు స్వీకరించిన డిఎఫ్ఓ రామ్మోహన్ నిజాయితీతో వ్యవహరిస్తే అటవీ సంపదను చాలా వరకు కాపాడగలుగుతారని చాలామంది తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభం..



**రామయంపేట,జూన్23 (సూర్యరేఖ)**రామాయంపేట పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పనులను సోమవారం చేపట్టడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన జొన్నల వెంకటేశం 6వ వార్డు తమ ప్లాట్ లో భూమి పూజ చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దేమె యాదగిరి,కాంగ్రెస్ జెనరల్ సెక్రటరీ అల్లాడి వెంకటేష్,దోమకొండ యాదగిరి,రెవెల్లి వినయ్ సాగర్, వార్డు కమిటి సభ్యులు ధోనేటి గోపాల్,బీర స్వామి, మంగలి పవన్,వడ్ల చంద్రమౌళి,వార్డు ఆఫీసర్లు శరత్,శంకర్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ బ్యాండ్ ట్రెనింగ్ లో మెదక్ జిల్లా రెండవ స్థానం..

**సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు**





**మెదక్,జూన్23(సూర్యరేఖ)**పాసింగ్ అవుట్ పరేడ్లో బాగంగా మెదక్ జిల్లా 2వ స్థానం పొందింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. ఫిబ్రవరి 5 తేదీ ప్రారంభమై జూన్ 20వ తేదీన జరిగిన పాసింగ్ అవుట్ పరేడ్లో బాగంగా మెదక్ జిల్లా 2వ స్థానం పొందింది.అతి తక్కువ సమయంలో మంచి శిక్షణ పొంది అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రెండవ స్థానం పొందినందుకు జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందిని అభినందించి రివార్డు మంజూరు చేయడం జరిగింది.భవిష్యత్తులో జరిగిబోయే పోలీస్ డ్యూటీ మీట్ లో కూడా మంచి ప్రతిభ కనబరిచి అల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ కు సెలెక్ట్ కావాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.రిఫ్రెష్ కోర్స్ లో మెదక్ జిల్లాకు చెందిన నార్కోటిక్ (డాగ్) జగిలానికి కూడా రెండవ స్థానం పొందనందుకు జిల్లా ఎస్పీ అభినందించి రివార్డ్ మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్,ఆర్ఐ,లు రామకృష్ణ, శైలందర్, ఆర్ఎసై నరేష్,సిబ్బంది పాల్గొన్నారు.

# నోయిడాలో ఘనంగా 400వ మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూంను ప్రారంభం

**హైదరాబాద్,జూన్ 23 (సూర్యరేఖ)** నోయిడా పట్టణం,సెక్టార్ 18లో మలబార్ గోల్డ్ డైమండ్స 400వ షోరూంను ఘనంగా ప్రారంభించారు. మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్ ఈ షోరూంను ప్రారంభించారు.ఇండియా ఆపరేషన్స మేనేజింగ్ డైరెక్టర్ ఓ.ఆషర్,గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.పి.వీరనక్కుట్టి,గ్రూప్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సలీష్ మాథ్యూ,రిటైల్ ఆపరేషన్స్ హెడ్ పి.కె.సిరాజ్ (రెస్ట్ ఆఫ్ ఇండియా) రీజినల్ హెడ్ ఎన్.కె.జిషాద్,మేనేజ్మెంట్ బృందంలోని ఇతర సభ్యులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.భారతదేశంలోని నోయిడాలో కొత్త షోరూముని ప్రారంభించడం ఒక మైలురాయిగా నిలిచిపోయింది.భారతదేశంలో మరియు ప్రపంచ వ్యాప్తంగా 15 దేశాల్లో తమ ఉనికిని విస్తరించడానికి దూకుడుగా వృద్ధి ప్రణాళికను రూపొందించిన మలబార్ గోల్డ్ డైమండ్స.23 జూన్ 2025 ప్రపంచంలోనే అతిపెద్ద రిటైల్ ఆభరణాల వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ డైమండ్స్,తమ 400వ షోరూం ప్రారంభోత్సవం తో, అంతర్జాతీయ స్థాయిలో ఒక గొప్ప మైలురాయిని చేరుకుంది.ఈ సందర్భాన్ని సగర్వంగా వేడుక చేసుకుంది. నోయిడాలోని సెక్టార్ 18లో కొత్త షోరూమ్ ప్రారంభంతో,తమ విస్తరణ కార్యక్రమాల్లో ఒక మైలురాయిగా గుర్తించబడింది. ఇది ప్రపంచవ్యాప్తంగా మలబార్ బ్రాండ్ యొక్క వేగవంతమైన విస్తరణను బలోపేతం చేస్తుంది.మలబార్ యొక్క 400వ షోరూం ప్రారంభోత్సవం అనేది,భారతదేశం మరియు ప్రపంచ వ్యాప్తంగా మలబార్ ఉనికిని మరింతగా పెంచే లక్ష్యంతో కూడిన విస్తృతమైన ప్రతిష్టాత్మక వృద్ధి వ్యూహంలో భాగం. ప్రస్తుతం రూ.63,000 కోట్ల టర్నోవర్ మరియు 13 దేశాలలో ఉనికి కలిగిన మలబార్,తమ బ్రాండ్ ఆదాయాన్ని ఐఎన్ ఆర్ రూ.78,000 కోట్లకు పెంచాలని,ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 15 దేశాల్లో మరియు భారత



దేశంలోని 22 రాష్ట్రాలు మరియు 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో తమ ఉనికిని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.మలబార్ తన రిటైల్ వ్యాపారాన్ని విస్తరిస్తున్న కొద్దీ,ఉపాధి సృష్టించడానికి కట్టుబడి ఉంది.ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 27,250 మంది నిర్వహణ బృంద సభ్యులతో తమ శ్రామిక శక్తిని విస్తరించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. ప్రపంచంలోని అత్యంత విశ్వసనీయ మరియు బాధ్యతాయుత మైన ఆభరణాల బ్రాండ్లలో ఒకటిగా మలబార్ హోదాను మరింత పటిష్టం చేస్తుంది. ఈ షోరూము ప్రారంభోత్సవం సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహ్మద్ మాట్లాడుతూ... "నోయిడాలో మా 400వ షోరూమ్ను ప్రారంభించడం పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నామన్నారు.ఈ మైలురాయి మా వృద్ధి ఆశయాలకు నిదర్శనం, భారతదేశం మరియు ప్రపంచ వ్యాప్తంగా నంబర్ 1 గ్లోబల్ జ్యువెలరీ రిటైలర్గా పేరుగాంచాలనే మా ప్రయాణంలో నిరంతరం విస్తరిస్తున్న మా అడుగుజాడలను సూచిస్తుంది.మా లక్ష్యాన్ని చేరుకోవడంలో ప్రముఖ పాత్ర పోషించిన మా కస్టమర్లు,నిర్వహణ బృందం సభ్యులు, వాటాదారులు,ఇతర స్టేక్ హోల్డర్స్ అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 60 కొత్త షోరూమ్లు మరియు తయారీ యూనిట్లను స్థాపించడం మరియు రూ.78,000 కోట్ల టర్నోవర్ను సాధించడం లక్ష్యంగా చేసుకుని,వృద్ధిని పెంచడానికి రూ.5,000 కోట్లలకు పైగా పెట్టుబడి పెట్టడం లక్ష్యంగా ఒక సమగ్ర వ్యాపార వ్యూహాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.ప్రతి కొనుగోలుతో,మా కస్టమర్ల పట్ల మరియు వారి ప్రయోజనాల పట్ల అత్యంత శ్రద్ధ వహిస్తూ,వారి ప్రయోజనాల పరిరక్షణను నిర్ధారిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ,నైతిక పద్ధతులు పాటిస్తూ,ఆభరణాల షాపింగ్ అనుభూతిని పునర్ నిర్వచించటానికి మేము ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామన్నారు.మా విస్తరణతో అదనంగా 3,500 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా,పెద్ద ఆభరణాల తయారీ రంగానికి మద్దతు వస్తున్నామ ని వెల్లడించారు. మా వ్యాపార కార్యకలాపాలు పూర్తి పారదర్శకతతో మరియు కఠినమైన చట్టాలకు లోబడిన బలమైన పునాదుల పై నిర్మించబడ్డాయనీ వివరించారు. అంతే కాకుండా వాణిజ్య సంస్థలు, ఆర్థిక సంస్థలు ప్రభుత్వ నియంత్రణ సంస్థలతో పూర్తిగా సహకరించడం ద్వారా,మా జాతీయ అంతర్జాతీయ వ్యాపార కార్య కలాపాలు దృఢంగా, విశ్వసనీయంగా మరియు ఎవరూ వేలెత్తి చూపని విధంగా ఉన్నాయని బలంగా చెప్పగలం" అని మలబార్ గ్రూప్ వైస్- చైర్మన్ అబ్దుల్ సలాం కెపి వ్యాఖ్యానించారు. మలబార్ గోల్డ్ డైమండ్స్, ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆషర్.ఓ మాట్లాడుతూ. "భారతదేశ వ్యాప్తంగా మలబార్ గోల్డ్ డైమండ్స్ గొప్ప పురోగతి సాధించిందని వెల్లడించారు.ఇది మాకు అతిపెద్ద మార్కెట్ మరియు అభివృద్ధికి అవకాశం కలిగి ఉందని,ఈ వృద్ధి వేగాన్ని కొనసాగించడానికి మాకు స్పష్టమైన ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయన్నారు.ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి ప్రస్తుత మరియు కొత్త రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో మా ఉనికిని బలోపేతం చేస్తామన్నారు.మొత్తం 22 రాష్ట్రాలు మరియు 3 కేంద్రపాలిత ప్రాంతాలకు చేరుకుంటాము" అన్నారు.

# గంజాయి రహిత సమాజ నిర్మాణమే మనందరి లక్ష్యం కావాలి







**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**

**తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి**

**బెల్లంపల్లి,జూన్23 (సూర్యరేఖ)** యాంటీ-డ్రగ్ అవేర్నెస్ వారోత్సవాలలో భాగంగా తంగళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. నేటితరం యువత,ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల మహమ్మారికి దూరంగా ఉంటూ,ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని,గంజాయి రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి పిలుపునిచ్చారు.యాంటీ-డ్రగ్ అవేర్నెస్ వారోత్సవాలలో భాగంగా సోమవారం తాండూర్ సర్కిల్ కార్యాలయంతో పాటు మాదారం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సి.ఐ మాట్లాడుతూ...విద్యార్థి దశ మీ జీవితానికి అత్యంత కీలకమైన పునాది.ఈ సమయంలో తెలియని ఆకర్షణలకు లోనై గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడితే మీ భవిష్యత్తు అంధకారమయమవుతుంది.ఇది కేవలం మీ ఆరోగ్యాన్ని మాత్రమే కాదు,మీ కుటుంబాన్ని, మీ కలలను కూడా నాశనం చేస్తుంది.పోలీసులు మీ శ్రేయోభిలాషులు.ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ చాలా కఠినమైనది,ఒకసారి ఈ కేసులో చిక్కుకుంటే జీవితాంతం దాని పర్యవసానాలు అనుభవించాల్సి వస్తుంది.కాబట్టి,మీరంతా చైతన్యవంతులై,మీ స్నేహితులను కూడా ఈ వ్యసనం వైపు వెళ్లకుండా కాపాడాలి అని హితవుపలికారు.విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా,గంజాయి దుష్ప్రభావాలను కళ్ళకు కట్టినట్లు చూపే దృశ్యరూపక వీడియోలను ప్రదర్శించి,వారిలో బలమైన అవగాహన కల్పించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్టేషన్ ఆవరణలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణతో పాటు, విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు.సర్కిల్ పరిధిలో గంజాయి రహితంగా మార్చేందుకు పోలీస్ శాఖ అహర్నిశలు శ్రమిస్తోందని,ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతిరోజూ వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని సిఐ తెలిపారు. ప్రజల చైతన్యం, సహకారంతోనే గంజాయిని పూర్తిగా నిర్మూలించగలమని,తద్వారా నేరరహిత సమాజాన్ని స్థాపించగలమని ఆయన గట్టిగా విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాదారం ఎస్సై సౌజన్య, శిక్షణ ఎస్ఐ అనూష ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు..



**రామాయంపేట,జూన్ 23(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు సోమవారం రామాయంపేట మండలం శివాయిపల్లి గ్రామంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు పార్టీలతీతంగా ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అందుకు లబ్ది పొందిన కుటుంబం సభ్యులు బల్లెల రేణుక మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి,స్థానిక మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,స్థానిక గ్రామ సెక్రటరీ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోచయ్యోళ్ల రాజు,ఇందిరమ్మ కమిటి సభ్యులు,గ్రామ పెద్దలు, కమిటి సభ్యులు,యూత్ అధ్యక్షులు లక్ష్మణ్,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేగుంట రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులకు రూ.45 కోట్లు మంజూరు..

**రానున్న 18 నెలల్లో రైల్వే బ్రిడ్జి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాను..**

**మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు**



**చేగుంట,జూన్23 (సూర్యరేఖ)**గత కొన్ని సంవత్సరాలుగా చేగుంట పట్టణ పరిధిలోని రైల్వే గేటు దగ్గర చేగుంటతో పాటు చుట్టుపక్కల గ్రామాల చిరకాల కోరికైన రైల్వే ఓవర్ బ్రిడ్జి పూర్తికి రూ.45 కోట్ల నిధులు మంజూరైనట్టు పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు తెలిపారు. దుబ్బాక ఎన్నికల్లో,దుబ్బాక ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసేటప్పుడు చేగుంట చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రధానంగా రెండు కోరికలు కోరారని ఆయన తెలిపారు.అందులో ప్రధానంగా చేగుంట పోలీస్ స్టేషన్ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ మంజూరు చేయాలని కోరారు.అందులో భాగంగానే చేగుంట రైల్వే ఓవర్ బ్రిడ్జికి రూ.45 కోట్లు భారత ప్రభుత్వం మంజూరు చేసినందున అతి త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తిచేసి స్థానిక ప్రజలకు ఇచ్చిన హామీని 18 నెలలలోనే పూర్తి చేసి ప్రజలకు ఇచ్చిన హామీని అతి తొందరగా నెరవేరుస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చేగుంట మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు దొంతిరెడ్డి ఎల్లారెడ్డి, మాజీ అధ్యక్షుడు చింతల భూపాల్,రాష్ట్ర ఓబీసీ బీజేపీ కార్యవర్గ సభ్యుడు కరణం గణేష్, రవికుమార్,అధ్యక్షుడు సిర్గ చంద్రశేఖర్,చేగుంట మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్,ప్రధాన కార్యదర్శులు కుమ్మరి నర్సింలు సీనియర్ నాయకులు రఘువీరారం,నాగభూషణం,సంతోష్ రెడ్డి, మల్లేష్ రమేష్,సాయిప్రసాద్,సాయిబాబా, రతన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు


## కస్తూర్బాగాంధీ పాఠశాల ఉపాధ్యాయురాలి పై వేటు..!



**మంచిర్యాల జిల్లా,జూన్ 23(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులను వేధిస్తున్న ఎస్ఓ మంజులను వెంటనే ఇక్కడి నుండి బదిలీ చేయాలని ఆ పాఠశాల విద్యార్థులు సోమవారం అక్కడికి వచ్చిన స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుతో తమ గోడు విన్నవించారు.విద్యార్థులపై పట్టింపు లేదని,సరైన ఆహారం అందించడం లేదని, మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తుందని,తమ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తుందని విద్యార్థులు ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ...మా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విద్య,వైద్యం పేదలకు ఉచితంగా అందాలని,వీటి పైన పోరాటం సాగుతుందని,గతంలో ప్రభుత్వం కంటే మా ప్రభుత్వం పేదల అభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు.విద్య,వైద్యంలో ఎలాంటి లోపాలు లేకుండా పేద ప్రజలకు న్యాయం జరగాలని మా ప్రభుత్వం ఆశిస్తుందన్నారు.ఇలా విద్యార్థులను వేధించేటటువంటి ఉపాధ్యాయురాలిని వెంటనే ఇక్కడి నుండి బదిలీ చేసి ఈ స్థానంలో ఇంకొకరిని భర్తీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించారు.

## సీరూర్ గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తా..

**మ్యాతరి అమృత్**



**అందోల్,జూన్23(సూర్యరేఖ)** వచ్చే ఎన్నికల్లో సిరూర్ గ్రామ సర్పంచ్ గా పోటీ చేసి దళితుల పట్ల పోరాటం చేస్తానని మ్యాతరి అమృత్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిరూర్ గ్రామం ఎన్ని సంవత్సరాలైనా అభివృద్ధిలో మాత్రం శూన్యం అన్నారు.ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నా చందంగా గ్రామ పరిస్థితి తయారయ్యిందన్నారు.వచ్చే ఎన్నికల్లో గ్రామ ప్రజల ఆశీర్వాదమ్ తో పోటీ చేసి సబ్బండా కులాలను కలుపుకొని భారీ మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.ఈసారి ప్రతి ఒక్కరు మీ బిడ్డగా ఆదరించి కులమతాల అతితంగా నిరుపేద కుటుంబమైన నన్ను మీ ఆశీర్వాదంతో గెలిపించాలనకోరారు.

# విశ్వ ఆటల వేదిక కార్యక్రమం అద్భుతం..

**యువకులు,విద్యార్థుల్లో క్రీడాశక్తికి ఇది సోపానం..**

**రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరాజాగౌడ్**

**ఘనంగా ప్రపంచ క్రీడా ఒలింపిక్ దినోత్సవం..**

**యువజ్యోతి కో-ఆర్డినేటర్ సత్యనారాయణ**





**రామాయంపేట,జూన్23(సూర్యరేఖ)** విశ్వ క్రీడా కురుక్షేత్రం ఒలంపిక్ క్రీడా దినోత్సవం సందర్భంగా రామాయంపేట స్థానిక యువ జ్యోతిస్పోర్ట్స్ క్లబ్ ఫుట్బాల్ అర్చరి అకాడమీ ఆధ్వర్యంలో క్రీడల పోటీలు,విన్యాసాలు వివిధ క్రీడల ప్రదర్శన రామయంపేట హైస్కూల్ మైదానంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామాయంపేట సిఐ వెంకటరాజాగౌడ్ ప్రారంభోత్సవం నిర్వహించారు. ఆయన అర్చరిపోటీలలో విల్లుపట్టి బాణంవేసి క్రీడా పోటీల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ హాకీ టీమ్ల మధ్య జరిగిన పోటీలను కూడా ఆయన ప్రారంభించారు.ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులకు సెటిల్ పోటీలు కూడా సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యంగా ఈ క్రీడా పోటీలను ఉద్దేశించి ముఖ్యఅతిథి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజాగౌడ్ మాట్లాడుతూ...ఇలాంటి కార్యక్రమాల వల్ల క్రీడలపై ప్రజలు, విద్యార్థులు యువకులకు ఎంతో ఆసక్తి ఏర్పడుతుందన్నారు. ప్రపంచ క్రీడలపై అవగాహన ఏర్పడింది గాక వివిధ క్రీడలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు.తమ పిల్లలను విద్యార్థులను క్రీడలకు అనుకూలంగా మార్చడం కూడా జరుగుతుందని ఆయన అన్నారు. మామూలుగా కనిపించే క్రీడల కన్నా కఠినమైన, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జరిగే విలువిద్య హాకీ క్రీడల్లో పిల్లలకు మరియు దర్పిది ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు అందరు సహకరించి క్రీడలనుముందుకు తీసుకు వెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విద్యార్థులు యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు నవదీప్,అరుణ్, చిన్ను,అక్షయర తన్ సాయి శశాంక్ మహేష్,నాని సిద్ధార్థ,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడిగా దేని యాదగిరి








**రామాయంపేట,జూన్23(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షునిగా రామాయంపేట పట్టణానికి చెందిన దేమె యాదగిరి 2వసారి నియామకం అయ్యారు. ఆదివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యవర్గ నియామక కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేసినట్లు దేమే యాదగిరి తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టి జగపతి, ఇతరులు పాల్గొన్నారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్యతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని మున్నూరు కాపుల సమస్యలు ఏవైనా ఉంటే సాధ్యమైనంత వరకు ప్రభుత్వానికి నివేదించి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా

**ఎల్లారెడ్డి నియోజకవర్గంలో రూ.80 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం..ఎమ్మెల్యే మదన్మోహన్**



**కామారెడ్డి,జూన్ 23(సూర్యరేఖ)** ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే మదన్మోహన్ అన్నారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలో రూ.80 కోట్లతో వివిధ అభివృద్ధి అభివృద్ధి పనులను అధికారులతో కలిసి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్ మాట్లాడుతూ...నియోజకవర్గ ప్రజలు ఏ నమ్మకంతో నన్ను గెలిపించారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి విషయంలో అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు.వెల్లుట్ల,వెల్లుట్ల తండా, వెంకటాపూర్, సోమార్యఘడ్ తండా గ్రామ ప్రజల చిరకాల కోరిక మేరకు రోడ్ నిర్మాణం పనులు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు,రైతులు భూసమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయం గ్రహించి మంత్రి పొంగులేటితో మాట్లాడి భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లింగంపేట మండలం ఎంపిక చేశామని తెలిపారు.గత 10 సంవత్సరాలుగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గ్రామాల్లో ఒక్క డబుల్ బెడ్ రూం ఇల్లు కూడా నిర్మించలేదని,కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల్లో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు మంజూరైన విషయం గుర్తు చేశారు. అలాగే కాళేశ్వరం 22వ ప్యాకేజీ పనుల కొరకు రూ.23 కోట్ల నిధులు మంజూరయ్యాయని నూతన రిజర్వాయర్ల నిర్మాణానికి అవసరమైన నిధులు విడుదల కోసం మంత్రి,సంబంధిత అధికారులతో చర్చించినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో రూ.50 కోట్ల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న రోడ్ల నిర్మాణం పూర్తయిందని వివరించారు.రాబోయే రోజుల్లో నియోజకవర్గానికి మరిన్ని నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మదన్మోహన్ హామీ ఇచ్చారు.

## వై.ఎం.ఐ.ఎస్ బిల్డింగ్ లో 26న ఉచిత వైద్యశిబిరం..

**నాంపల్లి,హైద్రాబాద్,జూన్23 (సూర్యరేఖ)** యువ పురుషుల అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో సేవయే అత్యున్నత మతం అనే ధ్యేయంతో 26 జూన్ 2025 గురువారం ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 2.30 వరకు కోటి,సుల్తాన్ బజార్,సి.బి.ఐ లేన్,పిల్లర్ నెం.1201,క్లాక్ టవర్ దగ్గర,వై.ఎం.ఐ.ఎస్ బిల్డింగ్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో ఛాతీ నొప్పి,శ్వాస తీసుకోవడంలో అసౌకర్యం,ఊపిరి ఆడకపోవడం వంటి సమస్యలకు నివారణ చికిత్స వాటికీ సంబంధించిన పరీక్షలు క్యాన్సర్ నివారణ స్క్రీనింగ్,కార్డియాక్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇతర వివరాలకు మిలింద్ భిడే 9866462864,9603226518 సంప్రదించవచ్చన్నారు.

## ఐవిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రమంతా రక్తదాన శిబిరాలు..

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు**



**కామారెడ్డ,జూన్23(సూర్యరేఖ)** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జూలై 6 ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని 12వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ...ఐవీఎఫ్ జాతీయ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,ఐవిఎఫ్ జాతీయ అడ్వైజరీ బోర్డు మెంబర్ గంజి రాజమౌళి గుప్తా,ల సూచనల మేరకు 29 రాష్ట్రాలలో రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని,దానిలో భాగంగా తెలంగాణలో కూడా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.దానిలో భాగంగానే మేడ్చల్ అధ్యక్షులు సంబు పాండయ్య,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల రజనీ కాంత్,ల సహకారంతో హైదరాబాద్ లోని రామంతాపూర్ వనస్థలిపురం లో బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సేవాదళ్ అధ్యక్షుడు ముస్తాల సాయి కృష్ణ,ల ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాల ఏర్పాటు చేయడం జరిగిందని దేశవ్యాప్తంగా 50 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని అన్నారు. రక్తదానానికి ముందుకు వస్తున్న రక్తదాతలకు సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాజీ సర్పంచ్ నరేష్ ఆధ్వర్యంలో కంజామల్లూర్ లో గంప జాతర..





**అందోల్,జూన్23(సూర్యరేఖ)**కాంజమాల్పూర్ లో గంప జాతర మాజీ సర్పంచ్ నరేష్ ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా ప్రజలు గ్రామస్తులు బోనాలు ఎత్తుకొని వర్షాలు సమృద్ధిగా పడాలని గంప జాతర నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు సోదర సోదరీమణులు భారీగా పాల్గొన్నారు



## మహేశ్‌బాబుతో కలిసి పనిచేసినప్పుడు గిల్టీగా ఫీలయ్యా..

అతడు, సైనికుడు సినిమాల్లో సూపర్‌స్టార్ మహేశ్‌బాబు తో జోడీ కట్టింది హీరోయిన్ త్రిష నిజానికి ఈ బ్యూటీకి మహేశ్ సినీ ఇండస్ట్రీలోకి రాకముందే తెలుసు. వీరిద్దరూ చెన్నైలోనే కాలేజీ విద్య పూర్తి చేశారు. మ్యూచువల్ ఫ్రెండ్స్ ద్వారా మహేశ్, త్రిష మధ్య పరిచయం ఏర్పడింది. కానీ యాక్టర్స్ అవుతామని అస్సలు అనుకోలేదని గతంలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. అదే ఇంటర్వ్యూలో మహేశ్ గురించి మరిన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.

**షూటింగ్ అయిపోగానే..**

త్రిష మాట్లాడుతూ.. మహేశ్ అద్భుతమైన నటుడు. నాకు ఇష్టమైన నటుల్లో ఆయన ఒకరు. పెద్ద స్టార్ అయినప్పటికీ తోటి నటులను ఎంతో గౌరవిస్తారు. చాలామందికి అది చేతకాదు. తను చాలా ప్రొఫెషనల్. చాలా హార్డ్‌వర్క్ చేస్తారు. నాకేమో.. షూటింగ్ అయిపోగానే అలసటతో త్వరగా ఇంటికి వెళ్లిపోదామనిపిస్తుంది. కానీ వేకువజామునే సెట్‌కు వచ్చిన మహేశ్ మాత్రం రాత్రి 10.30 గంటలవరకు అక్కడే ఉంటాడు. అలా ఆయనతో కలిసి పనిచేసేటప్పుడు గిల్టీగా ఫీలయ్యాను.

**ఎప్పుడూ మానిటర్ దగ్గరే..**

తను వానిటీ వ్యాన్‌కు వెళ్లగా నేనెప్పుడూ చూడలే దు. తన సీన్ షూట్ లేనప్పుడు కూడా.. మానిటర్ దగ్గరే కూర్చునేవారు అని చెప్పుకొచ్చిం ది. త్రిష చివరగా గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో నటించింది. మహేశ్‌బాబు సినిమా చేస్తున్నాడు. రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా చేస్తోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది.



## ముగ్గురు స్టార్స్ రిజెక్ట్ చేసిన కథతో హిట్టుకొట్టిన యంగ్ హీరో..

2013లో విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది ఓ సినిమా. చిన్న చిత్రంగా అడియన్స్ ముందుకు వచ్చి సంచలనం సృష్టించింది. అంతేకాదు.. తక్కువ సమయంలోనే ఆ మూవీ ప్రేక్షకుల హృదయాలను దోచుకుంది. అయితే ఆ చిత్రాన్ని ముగ్గురు స్టార్స్ రిజెక్ట్ చేశారు. చివరకు ఓ యంగ్ హీరో ఆ సినిమా చేసేందుకు ముందుకు వచ్చారు. కట్ చేస్తే ఆ మూవీ ఏకంగా 55 అవార్డులు గెలుచుకుంది. అందులో అతడి అద్భుతమైన నటనకు విమర్శకుల ప్రశంసలు వచ్చాయి. ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలుసా.. ? అదే భాగ్ మిల్కా భాగ్.. బాలీవుడ్ ఇండస్ట్రీలో సెన్సేషన్ అయిన మూవీ. రాకేష్ ఓం ప్రకాష్ మెహ్రా దర్శకత్వం వహించిన ఈ సినిమాను ప్రముఖ రన్నర్ మిల్కా సింగ్ జీవితం ఆధారంగా రూపొందించారు. ఇందులో ఫర్హాన్ అక్తర్ ప్రధాన పాత్ర పోషించారు. అయితే ఈ సినిమాను ఫర్హాన్ అక్తర్ కంటే ముందు బీటౌన్ ఇండస్ట్రీలో పాపులర్ అయిన అమిర్ ఖాన్, హృతిక్ రోషన్, రణవీర్ సింగ్ లకు వినిపించారు. కానీ ఈ ముగ్గురు బయోపిక్ సినిమాను చేసేందుకు ముందుకు రాలేదట. ఈ విషయాన్ని రాకేష్ ఓంప్రకాష్ మెహ్రా తన ఆత్మకథ 'ది స్ట్రేంజర్ ఇన్ ది మిర్రర్'లో రాసుకొచ్చారు. 'నేను ఈ కథను హృతిక్ రోషన్‌కి చెప్పాను. కానీ అప్పటికే అతడి చేతిలో క్రిష్ సినిమాలు ఒప్పుకోవడం వల్ల ఈ సినిమాకు నో చెప్పారు. ఆ తర్వాత నాతో కలిసి రంగ్ దే బసంతి సినిమా చేసిన అమిర్ ఖాన్ సైతం ఈ మూవీని రిజెక్ట్ చేశారు. అప్పుడు ఈ సినిమాకు రణవీర్ సింగ్ సరిపోతాడని అనుకున్నాను. కానీ అతడు కూడా ఈ సినిమాను వదిలేశాడు. కేవలం 15 నిమిషాలు కథ విన్న ఫర్హాన్ అక్తర్ మాత్రం వెంటనే ఒప్పుకున్నాడు" అంటూ రాసుకొచ్చారు. ఈ సినిమాను రూ. 30 కోట్ల బడ్జెట్‌తో నిర్మించగా బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా రూ.168 కోట్లు రాబట్టింది. అంతేకాకుండా ఈ సినిమాకు ఉత్తమ కొరియోగ్రఫీకి రెండు జాతీయ అవార్డులను గెలుచుకుంది. అలాగే . ఫర్హాన్ అక్తర్ ఉత్తమ నటుడిగా ఫిలింఫేర్ అవార్డును గెలుచుకున్నారు. నివేదికల ప్రకారం ఈ సినిమా మొత్తం 55 అవార్డులు గెలుచుకుందట. ప్రస్తుతం హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతుంది.


## కాజల్ ఫ్యామిలీ వెకేషన్.. ఏకంగా బికినీలో దర్శనమిచ్చిందిగా..!



కలువ కళ్ల సుందరి కాజల్ అగర్వాల్ పెళ్లైన తర్వాత సినిమాలు తగ్గించింది. పూర్తిగా తన సమయాన్ని ఫ్యామిలీకి కేటాయిస్తుంది. ఏదో అడపాదడపా మాత్రమే సినిమాలు చేస్తుంది. టాలీవుడ్‌తో పాటు అన్ని భాషల ఇండస్ట్రీలోనూ మంచి గుర్తింపు, గౌరవం దక్కించుకుంది కాజల్. పెళ్లి తర్వాత సినిమాల ఎంపిక మొదలుకుని అన్ని విధాలుగా హుందాగా వ్యవహరించడం, ఒక వివాహితగా బాధ్యతాయుతంగా ఉండడం చూడముచ్చటగా అనిపిస్తుంది. తల్లి అయినప్పటి నుండి అయితే కొడుకు ఆలనాపాలనా చూసుకుంటూ సరదాగా గడుపుతుంది. ఎక్కడికి వెళ్లిన కొడుకుని తీసుకొనే వెళుతుంది. తాజాగా కాజల్ అగర్వాల్ మాల్దీవ్ వెకేషన్‌ని ఎంజాయ్ చేస్తుంది. కుమారుడు, కొడుకుతో పాటు తన చెల్లి నిషా అగర్వాల్‌తో ఫుల్ చిల్ అవుతుంది. ఎప్పుడు లేని విధంగా ఈ సారి బికినీ వేసి కుర్రాళ్ల మతులు పోగొట్టింది. వైట్ కలర్ బికినీలో సూపర్ హాట్‌గా కనిపిస్తున్న కాజల్‌ని చూసి నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. కాజల్ చెల్లి నిషా అగర్వాల్ కూడా హీరోయిన్ అన్న విషయం తెలిసిందే. ఇద్దరు బికినీలో కనిపిస్తూ తెగ ముచ్చట్లు చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు. వారి పిక్స్ ఇప్పుడు వైరల్‌గా మారాయి. మొత్తానికి కాజల్ అగర్వాల్ తన మదర్ డ్యూటీని నిర్వర్తిస్తూనే ఎప్పటికప్పుడు కొడుకుతో ఉన్న ఫోటోలు, వీడియోలను షేర్ చేయడం ద్వారా మరింతగా ఫాలోవర్స్‌ను పెంచుకునే ప్రయత్నం చేస్తుంది. కాజల్ నటించిన కన్నప్ప సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఆ సినిమాలో గెస్ట్ పాత్రలో మాత్రమే కనిపిస్తుంది. ముందు ముందు సెకండ్ ఇన్నింగ్స్‌లో అక్కగా, అమ్మగా కాజల్ నటిస్తే కచ్చితంగా మరిన్ని ఆఫర్లు వచ్చే అవకాశం ఉంది. మరి కాజల్ అలా నటించేందుకు సిద్ధమేనా , లేకుంటే హీరోయిన్‌గానే మరికొన్నాళ్లు కొనసాగిస్తుందా చూడాలి. 2020లో పెళ్లి చేసుకున్న కాజల్ 2022 ఏప్రిల్ 19న కుమారుడు నీల్ కిచ్లూకి జన్మనిచ్చింది. ఇక అప్పటి నుండి కాజల్ అగర్వాల్ సినిమాలకి కాస్త దూరంగానే ఉంటుంది.

## బాక్సాఫీస్ వద్ద కుబేర.. వీకెండ్‌లో ఎన్ని కోట్లు వచ్చాయంటే?

ధనుశ్, నాగార్జున కీలక పాత్రల్లో వచ్చిన తాజా చిత్రం కుబేర. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన ఈ సినిమా.. బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. తొలిరోజే పాజిటివ్ టాక్ రావడంతో వసూళ్లపరంగా రాణిస్తోంది. ఈ మూవీకి ప్రపంచవ్యాప్తందా మూడు రోజుల్లోనే రూ.87 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. ఈ వసూళ్లతో ఈ వీకెండ్‌లో ప్రపంచవ్యాప్తంగా ఏకంగా తొమ్మిదో స్థానంలో నిలిచింది. హాలీవుడ్ హీరో డకోటా జాన్సన్ నటించిన మెటీరియలిస్ట్స్ మూవీని అధిగమించింది. ఇండియా వ్యాప్తంగా చూస్తే మూడు రోజుల్లో కుబేర మూవీ రూ.48.60 కోట్ల నికర వసూళ్లను సాధించింది. దేశవ్యాప్తంగా రూ. 57 గ్రాస్ కోట్ల వసూళ్లు రాబట్టింది. ఓవర్‌సీస్‌లో రూ.23 కోట్లకు పైగా వసూళ్లు రాగా.. ఓవరాల్‌గా రూ.80 కోట్లకు పైగా కలెక్షన్స్‌తో దూసుకెళ్తోంది. ఇదే జోరు కొనసాగితే త్వరలోనే నాగ చైతన్య చిత్రం తండేల్ రూ.88.25 కోట్ల వసూళ్లను అధిగమించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ చిత్రంలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించింది. బాలీవుడ్ నటుడు జిమ్ సర్భ్ ప్రధాన పాత్ర పోషించారు. మరోవైపు అదే రోజు విడుదలైన ఆమిర్ ఖాన్ నటించిన సితారే జమీన్ పర్ సినిమా రూ.88 కోట్ల కలెక్షన్స్ సాధించింది. ప్రపంచవ్యాప్తంగా విడుదలైన సినిమాలపరంగా చూస్తే హౌ టు ట్రైన్ యువర్ డ్రాగన్, 28 ఇయర్స్ లేటర్, ఎలియో వంటి చిత్రాలు ఈ జాబితాలో ముందంజలో ఉన్నాయి. బాలేరినా మూవీ సితారే జమీన్ పర్‌కు కాస్తా దగ్గరగా ఉంది.



## నాగార్జున ఎవరి కాళ్లకు దండం పెట్టడు.. ఒక్క ఆయనకు మాత్రమే: చిరంజీవి



శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో వచ్చిన తాజా చిత్రం కుబేర. ఈ మూవీకి విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్ వస్తోంది. ధనుశ్ కీలక పాత్ర పోషించిన ఈ సినిమాలో టాలీవుడ్ కింగ్ నాగార్జున కూడా నటించారు. ఈ సినిమా సక్సెస్ కావడంతో మేకర్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. తాజాగా హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగార్జున గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. నాగార్జున ఎవరి కాళ్లకు దండ పెట్టడు.. ఒక్క ఆయనకు తప్పా.. అని అన్నారు. మెగాస్టార్ మాట్లాడుతూ..'నాగార్జున ఎవరి కాళ్లకు దండం పెట్టడు.. ఒక్క ఆయన మీ నాన్నగారి( సునీల్ నారంగ్ తండ్రి నారాయణ్‌దాస్ నారంగ్) కాళ్లకు తప్పా. నాకు ఆయన అంతే ఇష్టం. ఆయన గౌరవాన్ని నిలబెడుతూ మీరిద్దరు కూడా వెళ్లడం చాలా గర్వంగా ఉంది. అంతేకాకుండా థర్డ్ జనరేషన్ జాన్వీ కూడా అదే బాటలో వెళ్తోంది. మళ్లీ మాతో సినిమా చేయొచ్చు కదా అని సునీల్ నారంగ్ నాతో అన్నారు. మా నాన్నగారు మీ సినిమాలు చేసి బాగా డబ్బులు సంపాదించాం. కానీ ఆ తర్వాత అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ పెట్టిన తర్వాత మీకు సినిమాలు రాకుండా పోయాయి కదా (నవ్వుతూ). ఇక మీ మూడో తరం నిర్మాత జాన్వీకి ఆల్ ది బెస్ట్. ఇక జాన్వీతో కూడా సినిమా చేస్తే మూడు జనరేషన్స్‌తో చేసినట్లవుతుందని' చిరంజీవి అన్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,